

ధవళేశ్వరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి వచ్చి చేరుతున్న వరదతో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. కాటన్ బ్యారేజ్ నుంచి ఆదివారం ఉదయం 5.46 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. అయితే సాయంత్రానికి ఉధృతి మరింత పెరగడంతో కాటన్ బ్యారేజ్ మొత్తం 175 గేట్లను 1.5 మీటర్లు పైకి ఎత్తి 6,18,044 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదైంది. ఎగువున అన్ని ప్రాంతాల్లో గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. భద్రాచలం వదద్ద 35.60 అడుగుల వరకు పెరిగిన నీటిమట్టం ఆపై తగ్గుముఖం పట్టి ఆదివారం సాయంత్రానికి 34.60 అడుగులకు చేరుకుంది. దీంతో సోమవారం వరద మరింత పెరిగే అవకాశం ఉంది.

నిండు గోదావరి



ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి ఉధృతి



పేదల కడుపు.. కందిపెనదె!

- 4 నెలలుగా అందని కందిపప్పు
- ఆగస్టు నెల రేషన్‌లోనూ నిరాశే
- ఇంకనూ ఖరారు కాని టెండర్లు

కలెక్టరేట్(కాకినాడ), జూలై 27 (ఆంధ్రజ్యోతి): చాలా కాలంగా పేదింటికి కందిపప్పు దూరమైంది..గత వైసీపీ ప్రభుత్వంలో కందిపప్పు సరఫరా నిలిచిపోయింది..ఆ ప్రభు త్వంలో ఇచ్చినా అరకొరగానే ఉండేది.అయితే కూటమి ప్రభుత్వంలో కందిపప్పు తప్పనిసరిగా సరఫరా చేస్తారని అంతా ఆశించారు. అయితే అదీ నిరాశగానే మారింది. ఎందు కంటే గత నాలుగు నెలలుగా రేషన్ దుకాణాల్లో కందిపప్పు పంపిణీ జరగడం లేదు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 15 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. కాకినాడ జిల్లాలో 6 లక్షల 54 వేల రేషన్‌కార్డులు ఉన్నాయి. వీరికి నెలకు 300 మెట్రిక్ టన్నులు కందిపప్పు కేటాయించాలి. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 3 లక్షల 75 వేల రేషన్‌కార్డులు ఉన్నాయి.వీరికి 200 మెట్రిక్ టన్నుల కందిపప్పు కేటాయించాలి.తూర్పుగోదావరి జిల్లాలో 5 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి.వీరికి 300 మెట్రిక్ టన్నులు కావాలి. మొత్తంగా మూడు జిల్లాలకు కలిపి 800 మెట్రిక్ టన్నులు కందిపప్పు పంపిణీ నిమిత్తం ప్రభుత్వం సరఫరా చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత కాలం క్రమం తప్పకుండా కందిపప్పును ప్రజా పంపిణీ వ్యవస్థలో అందజేసింది. కానీ నాలుగు నెలలుగా కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. అమరావతిలో కంది పప్పు టెండర్లు ఖరారు కాకపోవడంవల్ల సరఫరా నిలిచి పోయిందని అధికారులు అంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ చౌకధరల దుకాణాలకు ఎప్పుడు సరఫరా అవుతుందో చెప్పలేక పోతున్నారు. రేషన్ దుకాణాల్లో కిలో కందిపప్పు రూ.67కే లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.100 నుంచి రూ.110 వరకు ధర పలుకుతోంది. ఆగస్టులోనైనా పంపిణీ జరుగుతుం దని లబ్ధిదారులు ఆశగా చూస్తు న్నారు. వచ్చే నెలలో కూడా కందిపప్పు సరఫరా అయ్యే పరిస్థితి కనిపించడం లేదని అధికారులు అంటున్నారు.గత వైసీపీ ప్రభు త్వంలో ఒక నెల కంది పప్పు ఇస్తే రెండు నెలలు కోత విధించేవారు.కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా పంపిణీ చేసినప్పటికీ నాలుగు నెలలుగా కంది పప్పు సరఫరాకావడంలేదు. కాకినాడ జిల్లా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మేనేజర్ దేవుల నాయక్‌ను సంప్రదించగా ఈ నెల కంది పప్పు కేటాయింపులు జరగలేదన్నారు. దీంతో ఆగస్టులో అందే పరిస్థితి కానరావడంలేదు.



అమ్మ బడును!

అమ్మతనానికో రేటు

మీకు ఆడబిడ్డ కావాలా..? మగ బిడ్డ కావాలా..? లేదంటే ఒకేసారి అయిపోతోంది.. కవల పిల్లలు కావా లా? మగ బిడ్డకైతే ఒక రేటు.. ఆడ బిడ్డకైతే మరో రేటు.. కవల పిల్లలకైతే ఒక రేటు.. ఇలా అమ్మత నానికి రేటు కట్టేశారు.. వైద్యం పేరుతో దందాకు తెర లేపారు.. ఇష్టానుసారం దోచేస్తున్నారు. ఇది ఎంత వరకు కరెక్ట్ అనేది దంపతులు కూడా ఆలోచించుకో లేకపోతున్నారు. పిల్లలు కావాలనే ఆశతో వాళ్లు ఏం చెబితే దానికి ఊకొడుతూ లక్షలు పోస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం/ రాజమహేంద్రవరం అర్బన్)

అమ్మతనానికో రేటు పెట్టేశారు.. ఇష్టానుసారం అమ్మేస్తున్నారు.. ఐవీఎఫ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా.. ఒక్కో జంట నుంచి రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ లాగేస్తున్నా చూస్తూ ఊరుకుంటున్నారు. పిల్లలు కావాలనే ఆశతో వస్తున్న దంపతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు.. అయినా అడిగే నాథుడు లేడు..పట్టించుకునే పెద్దాయన లేడు..ఎవరు ఎంత చెబితే అంత.. సికింద్రాబాద్‌లోని ఒక సంతాన సాఫల్యత కేంద్రం లో జరిగిన ఘరానా మోసం ఉమ్మడి జిల్లాలో ప్రకంపనలు రేపుతోంది. మారిన జీవనశైలి కారణంగా నగరాలు, పట్టణాల్లో 30 నుంచి 40 శాతం మంది దంపతులు సంతాన లేమితో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గ్రామీ ణ ప్రాంతాల్లోనూ ఇటువంటి వారి సంఖ్య పెరుగుతోంది.ఇదే ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. పిల్లల కోసమని తమ వద్దకు వచ్చేవారిని వారి అండాలు, శుక్రకణాలతోనే సంతానం కలుగుతుందని చెప్పి అక్రమ మార్గాల్లో దాతలవి వినియోగిస్తూ లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నారు.

బలహీనతను క్యాష్ చేసుకుని..

పిల్లలు పుట్టలేదని సంతాన సాఫల్య కేంద్రాల వద్దకు వచ్చేవారి బలహీనతను క్యాష్ చేసుకుంటున్నారు. ముందుగా పలు పరీక్షల పేరుతో దందా ఆరంభమవుతుంది.పరీక్షలకే రూ.లక్ష వరకూ లాగేస్తారు. సంతానం కోసం వచ్చే వారి నుంచి రెండు నుంచి మూడేళ్ల పాటు వీలైనంత ఎక్కువ సొమ్ములు లాగడమే లక్ష్యంగా ఎక్కువ కేంద్రాలు నడుస్తున్నాయి. వచ్చిన దంపతులకు వారి వీర్యకణాలు, అండాలు వినియోగిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న కేంద్రాలు అసలు విషయాన్ని వారికి చెప్పకుండా మోసాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలున్నాయి. హైదరాబాద్‌లోని సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్‌లో ఇదే జరిగింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 50 కేంద్రాలు ఉండగా కొన్ని కేంద్రాలు ఇదే పద్ధతి అవలంభిస్తున్నాయి. ఆరోగ్యంగా ఉన్న పురుషుల నుంచి వీర్యకణాలు,మహిళల నుంచి అండాలు సేకరిస్తున్నారు. వైద్యానికి వచ్చే దంపతుల అండాలు, వీర్యకణాలు సేకరించి ఏది లోపం ఉంటే అది తీసేసి వేరే వారిది వినియోగించి ఐవీఎఫ్ పద్ధతిలో ఫలదీకరించి మహిళ గర్భాశయంలో ప్రవేశపెడుతున్నారు.విషయం తెలిసినా చాలా మంది బయటకు చెప్పుకోలేకపోతున్నారు.ఇదే సమయంలో వీర్యకణాలు, అండం సేకరించే యువతీ, యువకులకు మితిమీరి ఇంజక్షన్లు చేయడంతో వారు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.

పర్యవేక్షణ లేక.. ఇష్టారాజ్యం..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని నగరాలు, పట్టణాల్లో ఉన్న సంతాన సాఫల్యకేంద్రాలు, ఐవీఎఫ్, ఐయూఐ, టెస్ట్‌ట్యూబ్ సెంటర్ల నిర్వహణపై సరైన పర్యవేక్షణ, నియంత్రణ లేదనే విమర్శలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఈ కేంద్రాలన్నీ జాతీయ, రాష్ట్రస్థాయిలో అనుమతులు, లైసెన్సులు తీసుకోవాల్సి ఉంటుంది. దాతల వీర్యకణాలు,అండం వినియోగిస్తే అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ, రెగ్యులైజేషన్ యాక్ట్ ప్రకారం

- ఫెర్టిలిటీ మాటున కాసుల వేట
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వైనం
- ఉమ్మడి జిల్లాలో 50 కేంద్రాలు
- పిల్లల కోసం రూ.లక్షల్లో వసూళ్లు
- పేరుకే ఐయూఐ, ఐవీఎఫ్
- మోసపోతున్న దంపతులు
- సికింద్రాబాద్ ఘటనతో ప్రకంపన

లైసెన్సు తీసుకుని వాటి మార్గదర్శకాలకు లోబడి కేంద్రాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎక్కువ కేంద్రాలు ఈ నిబంధనలు పాటించడం లేదు.అయినా ఇప్పటి వరకూచర్యలు లేవు. కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించి మో సాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

ఏమిటీ ఐవీఎఫ్, ఐయూఐ

పిల్లల కోసం వచ్చే దంపతులకు ఫెర్టిలిటీ, సంతాన సాఫల్య కేంద్రాల్లో రెండు రకాల పద్ధతులను అవలంభిస్తారు. మహిళల గర్భాశయంలో ఆపరేషన్ చేయడానికి వీలులేని చిన్నచిన్న కణుతులు లేదా సమస్యలు ఉండడం, గర్భాశయ ముఖద్వారం వద్ద చర్మం మం దంగా ఉండడం, పురుషుల వీర్యకణాల్లో కదలిక తక్కువగా ఉండడం, అన్నీ సక్రమంగా ఉన్నా ఫలదీకరణ పూర్తిస్థాయిలో జరగకపోవడం వంటి సమస్యలు ఉన్న వారికి పిల్లలు పుట్టడానికి ఐయూఐ(ఇంట్రా యుటిరైన్ ఇన్‌సెమినేషన్), ఐవీఎఫ్(ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) పద్ధతులు పాటిస్తారు. ఐయూఐలో భర్త నుంచి సేకరించిన వీర్యకణాలను శుభ్రపరచి భార్య అండం విడుదలయ్యే సమయంలో నేరుగా గర్భాశయంలోకి పంపిస్తారు. ఐవీఎఫ్‌లో ల్యాబ్‌లో ఫలదీకరణ చేసి ప్రవేశపెడతారు. ఇలా చేసినందుకు లక్షల్లో ఖర్చు చేయాల్సి ఉంటుంది. సింగిల్, డబుల్, ట్రిపుల్ సిట్టింగ్‌లు అంటూ ఉమ్మడి జిల్లాలో కనీసం రూ.3 లక్షలు నుంచి రూ.5 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయి. కచ్చితంగా సంతానం అంటూ కొన్ని సెంటర్లు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలు వరకూ ఫీజులు నిర్ణయించాయి.



సంతానలేమితో బాధపడుతున్న దంపతులే టార్గెట్‌గా ఇప్పుడు టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్లు, ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సెంటర్లు, సంతాన సాఫల్యత కేంద్రాలు ఇలా రకరకాల పేర్లతో వ్యాపార దందాకు తెరలేపాయి. వీటిల్లో అతి తక్కువ కేంద్రాలు మాత్రమే సంతానం కోసం వచ్చిన దంపతులకు అన్ని విషయాలు వివరించి, వారి అండాలు, వీర్యకణాలు సేకరించి ల్యాబ్‌లో ఫలదీకరించి మహిళల అండా(గర్భా)శయంలోకి ప్రవేశపెట్టడం ద్వారా సంతానభాగ్యం కల్పిస్తున్నారు.ఉమ్మడి జిల్లాలోని కాకినాడ,రాజమహేంద్రవరం, అమలాపురం తదితర ప్రాంతాల్లో పదుల సంఖ్యలో ఫెర్టిలిటీ సెంటర్లు ఉన్నాయి.ఉమ్మడి జిల్లా నుంచి ఎక్కువ మంది వైజాగ్ హైదరాబాదులోని కేంద్రాలకు వెళ్తున్నారు.

తూర్పున 19 కేంద్రాలు.. తనిఖీల్లేవ్

తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 19 సంతాన సాఫల్యకేంద్రాలు నడుస్తున్నాయి. వీటిలో రెండు అనపర్తిలో ఉంటే, మిగిలినవన్నీ రాజమహేంద్రవరంలోనే ఉన్నాయి. పెళ్లయిన వారికి సహజంగా గర్భం రాకపోతే వైద్యుల సహాయంతో గర్భధారణకు ఐవీఎఫ్ ప్రక్రియను ఉపయోగిస్తారు. సంతాన సాఫల్య కేంద్రాలు, ఏఆర్‌టీ బ్యాంకుల పనితీరు, ఇతర అంశాలను జిల్లావైద్య, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీల ద్వారా పరిశీలించాలి. కేంద్రాల్లో శిక్షణ పొందిన గైనకాలజిస్ట్‌లు, ఐవీఎఫ్ ట్రైనింగ్ అయిన వాళ్లు ఉన్నారా, ఎంబ్రియాలజిస్ట్, ఇతర వైద్య నిపుణులు ఎంతమంది ఉన్నారు అనే విషయాలను తనిఖీ చేయాల్సి ఉంటుంది. కానీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఇప్పటి వరకూ ఒక్క ఆకస్మిక తనిఖీ చేసిన ఊసేలేదు.నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఏ కేంద్రంపైనా ఇప్పటి వరకూ ఒక్క కేసు నమోదు కాకపోవడమే అందుకు ఉదాహరణ. తనిఖీల్లేక ఆయా కేంద్రాలు ఇష్టానురీతినఉంటున్నా యి.ఒక్కోసారి విషయం తెలిసినా వైద్యాధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పెళ్లి ఆలస్యమైతే సంతానలేమి..

సొసైటీలో ఇటీవల సంతానలేమి సమస్య బాగా పెరిగింది. పెళ్లయిన జంటలకు నార్మల్‌గా పిల్లలు పుట్టే పరిస్థితి తగ్గుతోంది. ఇది ఆందోళన కల్గించే విషయం. సంతానం కోసం ఐవీఎఫ్, సరోగసీ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. అక్కడ లక్షలు ఖర్చుపెట్టినా పిల్లలు పుడతారనే గ్యారంటీ ఉండడంలేదు. పెళ్లి ఆలస్యంగా చేసుకోవడం కూడా సంతానలేమికి ఒక కారణం. వివాహిత 25 ఏళ్లలోపు పిల్లలను కనడం సరైన సమయం. యువత లైఫ్ స్టైల్ మార్చుకోవాలి.

- బి.అక్కమాంబ, గైనిక్ విభాగం హెచ్‌వోడీ, రాజమహేంద్రవరం జీజీహెచ్



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

జగన్ అండ్‌కోకు ఉరిశిక్ష వేయాలి

రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

రాజమహేంద్రవరం రూరల్, జూలై 27(ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్లలో జే బ్రాండ్ నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో కి ఉరి శిక్షవేయాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మద్యం స్కాం చేస్తే జైలుకు పంపడం తప్పా.. జగన్‌పైనా మరో 12 కేసులు ఉన్నాయన్నారు. జగన్ తప్పు చేశాడు కాబట్టే భయపడుతున్నాడన్నారు. మద్యం కేసులో ఏమి జరిగిందో త్వరలో బయటకు వస్తుందన్నారు. మిథున్‌రెడ్డి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇన్‌చార్జిగా ఏం చేశారో అన్ని బయటకు వస్తాయన్నారు. జగన్ అసెంబ్లీకి రాడు కాని జీతం తీసుకుంటాడని విమర్శించారు. వైసీపీ నాయకులు ఆట ఆరంభించారు..దానిని మేము ముగిస్తున్నామన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో అడ్డగోలుగా బిల్లులు వేసి సీఎం రిలీఫ్ ఫండ్ తెచ్చుకునేవిధానం చేస్తున్నారని ఇది చాలా అన్యాయమన్నారు. అలాంటి ఆసుపత్రులు తీరు మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో గోరంట్ల మనువడు దండమూడి ఇషాన్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవరావు, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు,మత్స్యేటి ప్రసాద్ పాల్గొన్నారు.



చాగల్లులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావులకు సన్మానం

డ్వాక్రా పొదుపు సొమ్ము రూ.22 వేల కోట్లు

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

చాగల్లు, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా మహిళల పొదుపు సొమ్ములు బ్యాంకుల్లో రూ.22 వేల కోట్లు ఉన్నాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.చాగల్లులో ఆదివారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆ నిధులు డ్వాక్రా మహిళల అభివృద్ధికి సహాయ పడే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రజల కోసం బటన్ నొక్కానని, వారిని ఉద్దరించానని చెబుతున్న వైఎస్.జగన్ అందులో నొక్కిందే ఎక్కువని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనలో అప్పు పుట్టని పరిస్థితికి..దేశంలోనే అట్టడుగుస్థాయికి రాష్ట్రం చేరిందన్నారు.ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి మించిపోవడం వల్ల అప్పులు పుట్టని పరిస్థితి ఉందన్నారు.సీఎం చంద్రబాబుపై నమ్మకంతోనే బ్యాంకులు అప్పు ఇస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ ఒక్క సంక్షేమ పథకం ఆపలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 160 అన్నా కేంటీన్‌లు ప్రారంభించామని మరొక 40 ప్రారంభిస్తామని చెప్పారు.సిట్ దర్యాప్తు చేస్తున్న మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు అవినీతి జరిగిందని ప్రాథమికంగా దర్యాప్తులో తేలిందన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పను లకు నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబుకు విన్నవించినట్టు చెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి సీఎం చంద్రబాబు మాట జీవోతో సమానమని నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు మాట్లాడుతూ చాగల్లులో డంపింగ్‌యార్డు సమస్య పరిష్కరించాలని కోరారు.అనంతరం గ్రామంలో పర్యటించి కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్ చౌదరి,ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, నాయకులు కరుటూరి సతీష్, కేతా సాహెబ్,డొంగ రామకృష్ణ, బొల్లిన శివనాగేంద్ర,సూరపనేని చిన్ని, తాళ్ళూరి శ్రీనివాసరావు, మద్దిపాటి వీరరాఘవులు పాల్గొన్నారు.

పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు



తాళ్లపూడి, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథ కం పంప్‌హౌస్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి హఠాత్తుగా మంటలు వచ్చాయి. ఆదివా రం రాత్రి 9.30 గంటల సమయంలో సంఘటన జరిగింది. స్థానికులు గమనించి వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీస్, అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన పథకం వద్దకు చేరుకుని మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉంది. ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు శ్రీరామ చంద్ర మూర్తి సంఘటన ప్రదేశం వద్దకు చేరుకుని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 750 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ పాడైతే రెండేళ్ల కిందట మరమ్మతులు చేయించామని తెలిపారు.కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎంపీ, ఎమ్మెల్యేలకు సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు.

విద్యార్థులకు హరి హర వీరమల్లు ఫ్రీ షో

రాజానగరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : రాజానగరం నియోజకవర్గంలో ఆదివారం విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ఉచిత ప్రదర్శనకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అవకాశం కల్పించారు.ఈ మేరకు విద్యార్థులు ఆనందంగా నియోజకవర్గం నుంచి తండోప తండాలుగా తరలివచ్చారు. నియోజకవర్గంలోని రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండల కేంద్రాల్లోని థియేటర్లలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రదర్శించిన షోను సుమారు 1100 మంది విద్యార్థులు వీక్షించినట్టు జనసేన పార్టీ రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండల కన్వీనర్లు వేగిశెట్టి రాజు, కారిచర్ల విజయ్ శంకర్, అడ్డాల శ్రీను తెలిపారు. హరిహర వీరమల్లు సినిమా విజయం సాధించిన సందర్భంగా జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి ఆదివారం థియేటర్ల వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులతో కలిసి సినిమా వీక్షించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మన దేశ వీరుల గురించి విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఉచిత ప్రదర్శన కల్పించామన్నారు.



విద్యార్థులతో కలిసి సినిమా చూస్తున్న బత్తుల వెంకటలక్ష్మి

అంతరిక్షం.. అద్భుత అవకాశం!

- అంతరిక్ష విజ్ఞానంపై రాష్ట్రంలో తొలిసారిగా పది జిల్లా కేంద్రాల్లో అవగాహన శిబిరాలు
- రేపు అమలాపురం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహణ

అమలాపురం టౌన్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): అంతరిక్షంలో ఏం జరుగుతుంది. అక్కడ ఏం ఉంటుంది అనే ఉత్సుకత ప్రతీ విద్యార్థిలోను ఉంటుంది. విద్యార్థి దశ నుంచే అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు భావి భారత అంతరిక్ష పరిశోధకులుగా తీర్చిదిద్దేందుకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇస్రో భాగస్వామ్యంతో అమరావతి సైన్స్ సిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేయబడ్డ జిల్లా కేంద్రాల్లో తొలిసారిగా అంతరిక్ష అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నట్టు కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10 జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ శిబిరాలు నిర్వహిస్తారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతి పర్యవేక్షణలో సమగ్ర శిక్ష, ముస్కాన్ ఎడ్యుకమ్ ఫౌండేషన్ సహకారంతో నెల రోజుల్లో శిబిరాల నిర్వహణ పూర్తి చేస్తారు.



అంతరిక్ష అవగాహన శిబిరాల్లో ఏర్పాటు చేయనున్న నమూనాలు

ఏం చెప్తారు..?

భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధనల్లో విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈనెల 29న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో అంతరిక్ష అవగాహన శిబిరం నిర్వహిస్తారు. ప్రధానంగా ఇస్రో ఇప్పటివరకు చేపట్టిన ప్రయోగాలు, సాధించిన విజయాలు, ఉపగ్రహాలపై నమూనాలతో విద్యార్థులకు వివరిస్తారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కూడా తిలకించవచ్చు. అంతరిక్ష పరిశోధనల్లో జరిగిన అద్భుతాలను తెలియచేస్తారు. స్పేస్ మోడల్స్, విజువల్ డెమోస్, వీడియో ప్రజంటేషన్ ఉంటుంది. సైన్స్ సిటీ నుంచి వచ్చే రిసోర్స్ పర్సన్లు అంతరిక్ష వివరాలను విద్యార్థులకు వివరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వేల మంది విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞాన జ్యోతులు నింపాలన్నది లక్ష్యం కాగా ప్రతీ జిల్లా నుంచి 300 మందిని భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ప్రోత్సహించడమే లక్ష్యంగా పేర్కొన్నారు.

అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఉద్యోగ అవకాశాల కోసం వివరిస్తారని జిల్లా సైన్స్ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా నేతృత్వంలో అమలాపురంలో అంతరిక్ష అవగాహన శిబిరం జరుగుతుంది. శిబిరంలో విద్యార్థులకు అవగాహన కల్పించిన అనంతరం అంతరిక్ష విజ్ఞానంపై క్విజ్ పోటీలు నిర్వహిస్తారు. ఆయా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తారు. జిల్లాలో విద్యార్థులు, అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తిఉన్నవారు తిలకించాలని కోరారు.

'అఖండ 2' చిత్రీకరణ పూర్తి

మోతుగూడెం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా చింతూరు మండలం మోతు గూడెం పర్యాటక ప్రాంతాల్లో వారంరోజుల పాటు జరిగిన అఖండ2 సినిమా చిత్రీకరణ ముగిసింది. ధారాలమ్మ పిక్నిక్ స్పాట్ వద్ద నటుడు నందమూరి బాలకృష్ణ, యాంకర్ ఝాన్సీ తదితరులపై దర్శకుడు బోయపాటి శ్రీను పలు సన్నివేశాలు చిత్రీకరించారు. హీరో నందమూరి బాలకృష్ణతో పొల్లూరు శ్రీదుర్గా మల్లేశ్వరి ఆలయం ప్రధాన అర్చకుడు అయినవిల్లి కుమార్‌స్వామి శర్మ తదితరులు ఫొటోలు దిగారు. మోతు గూడెం యువకుడు ఆకురాతి అశోక్‌కుమార్ ఆర్మీ ఉన్నతాధికారిగా నటించాడు. అలాగే కాకినాడ, రాజమండ్రికి చెందిన యువకులు 150మందికి ఆర్మీ జవాన్ పాత్రలో నటించే అవకాశం కల్పించారు.



నటుడు బాలకృష్ణతో అర్చకుడు అయినవిల్లి కుమార్‌స్వామి శర్మ

ఉధృతంగా గోదావరి..

కోటిపల్లి పుష్కరాల రేవులో మెట్ల వరకు వరద నీరు

కె.గంగవరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి సముద్రంలోకి వదులుతున్న వరద నీటితో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం కోటిపల్లి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. పుష్కరాల రేవులో మెట్ల వరకు నీరు చేరుకుంది. కోటిపల్లి-ముక్తేశ్వరం ఫెర్రీ రేవులో టికెట్ల విక్రయాల వద్ద ఉన్న సిమెంటు రోడ్డు దాకా వరద నీరు వచ్చింది. సుందరపల్లి వద్ద ఏటిగట్టు బలహీనంగా ఉన్న ప్రదేశంలో ఇసుక బస్తాలు వేసి రక్షణ చర్యలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశామని, గోదావరి పరి వాహక ప్రాంత వీఆర్వోలు అప్రమత్తంగా ఉన్నారని తహశీల్దార్ శ్రీరామ్‌ప్రసాద్ తెలిపారు.



పుష్కరాల రేవులో వరదనీరు



కోటిపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



గండిపోశమ్మ ఆలయ గోపురాన్ని తాకిన వరద

దేవీపట్నం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): గత 4 రోజుల నుంచి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో ముంపు పరీవాహక ప్రాంతాలైన కొండమొదలు నుంచి పోశమ్మగండి వరకు వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆదివారం పోశమ్మగండి వద్ద ఆలయ గోపురాన్ని తాకింది. వరద మరింత పెరిగితే ఆలయం పూర్తిగా మునిగిపోయే పరిస్థితి ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురంపై దుష్ప్రచారాన్ని మానుకోవాలి

ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

పెద్దాపురం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): చారిత్రక పట్టణంగా పేరొందిన పెద్దాపురంపై దుష్ప్రచారం మానుకోవాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)తో కలిసి ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దాపురం అన్ని రంగాల్లో ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ క్రమంలో ఈ పట్టణంపై సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. ఎప్పుడో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు ఏదో జరుగుతున్నట్టు చెప్పడం సరికాదన్నారు. సూర్యబలిజ సామాజికవర్గానికి చెందిన వారు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పెద్దాపురంపై యూట్యూబర్ తులసీచంద్ చేసిన కథనంపై రాజప్ప అసహనం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. తుమ్మల మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారంతో పట్టణ ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, పైగా దీన్ని రాజకీయ నాయకులకు ఆపాదించడం సరి కాదన్నారు. విభిన్న సంస్కృతీ, సంప్రదాయాలు కలగలిసిన పెద్దాపురం చరిత్రను దిగజార్చడం ఎంతమాత్రం సరికాదన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే తనయుడు రంగనాగ్, కూటమి నేతలు పాల్గొన్నారు.

యూట్యూబర్‌పై చర్యలు తీసుకోవాలి

పెద్దాపురంలో వ్యభిచారం జరుగుతోందని యూట్యూబ్ ద్వారా కథనం ప్రసారం చేసిన తులసీచంద్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో కూటమి నేతలు, సూర్యబలిజ సంఘం సభ్యులు ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. దర్గా సెంటర్ నుంచి ర్యాలీగా తరలివచ్చి సీఐ విజయ్‌శంకర్, ఎస్ఐ మౌనికలకు వినతి అందజేశారు. తుమ్మల మాట్లాడుతూ తులసీచంద్ పెద్దాపురం వచ్చి వాస్తవాలు చెప్పాలన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

సత్యదేవుడికి రథసేవ



రథంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

అన్నవరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడికి ఆదివారం రథసేవ వేడుకగా జరిగింది. ఉదయం 10 గంటలకు స్వామి,అమ్మవార్లను ప్రధానాలయం నుంచి తూర్పురాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చారు. సుందరంగా వివిధ పుష్పాలతో అలంకరించిన రథంపై ఆశీనులు గావించి పండితులు ప్రత్యేకపూజ లు నిర్వహించారు. భక్తుల గోవిందనామస్మరణలు, పండితుల మంత్రోచ్చరణల నడుమ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. అనంతరం హారతులిచ్చిప్రధానాలయానికి తీసుకెళ్లారు.

గొల్లప్రోలులో చోరీ

25 గ్రాముల బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

గొల్లప్రోలు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు నగర పంచాయితీ పరిధి ఎస్సీ కాలనీలో చోరీ జరిగింది. గుడివాడ లోవకుమారి శనివారం రాత్రి పది గంటలకు రోజూ మాదిరిగానే ఇంటి హాలులో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రపోయింది. ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు కాలకృత్యాలు నిమిత్తం నిద్ర లేచిన సమయంలో బెడ్‌రూమ్‌లోని అల్మారా తెరిచి ఉండటానికి గుర్తించింది. గుర్తుతెలియని వ్యక్తులు అందులో ఉంచిన 25 గ్రాముల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్, నగదు చోరీ చేసినట్టు గుర్తించింది. బాధితురాలి ఫిర్యాదుతో గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు చేశారు.

ఉరేసుకున్న పశ్చిమ బెంగాల్ వాసి



దివాకర్ కుమార్ మృతదేహం

రాజానగరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంతమూరులో ఆదివారం ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన దివాకర్ కుమార్ రావణి(21) స్థానిక శ్రీరాజా మెటల్ ఇండస్ట్రీస్‌లో 2 నెలలుగా కూలీ పనులు చేసుకుంటున్నాడు. శనివారం రాత్రి 10.30 గంటల వరకు తోటి కార్మికులతో కలిసి పనిచేశాడు. తెల్లవారుజామున ఇండస్ట్రీలోని ఒక షెడ్‌లో వేలాడుతూ ఉండడం గమనించిన తోటి కార్మికుడు రాజీవ్ కుమార్ సింగ్ ఇండస్ట్రీ యజమాని తాడేపల్లి విజయ్ కుమార్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. దీంతో విజయ్ కుమార్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఉరేసుకున్నట్టు గుర్తించాడు. రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు రాజానగరం ఎస్ఐ నారాయణమ్మ కేసు నమోదు చేసినట్టు సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు.

బండారుపేటలో యువకుడు..



చిన్న (ఫైల్)

కొత్తపేట, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వాడపాలెం గ్రామశివారు బండారుపేటకు చెందిన పంతాడి చిన్న(21) ఆదివారం ఉదయం వాడపాలెం ఏటిగట్టు ప్రాంతంలో ఉన్న పశువుల పాకలో ఉరివేసుకుని మృతి చెందినట్టు ఎస్ఐ జి.సురేంద్ర తెలిపారు. చిన్న నాలుగేళ్ల క్రితం అర్చనను ప్రేమవివాహం చేసుకున్నాడు. శనివారం సాయంత్రం గ్రామంలో జరిగే ఫంక్షన్‌కు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి రాత్రి 11 గంటలు అయినా ఇంటికి తిరిగి రాలేదని తండ్రి తాతారావు తెలిపాడు. ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో రాత్రంతా గాలించామని, ఆదివారం ఉదయం 5 గంటలకు బండారుపేటకు ఎదురుగా ఉన్న ఏటిగట్టుపై పశువుల పాకలో చిన్న ఉరి వేసుకుని కనిపించాడని చెప్పాడు. ఎస్ఐ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తండ్రి తాతారావు ఫిర్యాదుతో అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భర్త చేతిలో భార్య దారుణ హత్య

కొంతమూరులో ఘటన



ఉషారాణి (ఫైల్)

రాజానగరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని కొంతమూరులో భర్త చేతిలో భార్య దారుణ హత్యకు గురైంది. స్థానిక సంతోష్‌నగర్‌కు చెందిన వేమగిరి ఉషారాణి(28)కి పదేళ్ల కిందట నర్సీపట్నం మండలం గిడుగుటూరు గ్రామానికి చెందిన వేమగిరి మాణిక్యంతో వివాహం జరిగింది. అనంతరం ఇద్దరు కొంతమూరులోని సంతోష్‌నగర్‌లో నివాసం వచ్చారు. మాణిక్యం వెల్డింగ్ పనిచేసుకుని కుటుంబాన్ని పోషించేవాడు. భర్త తరచూ భార్యను అనుమానిస్తూ వేధింపులకు గురిచేసేవాడు. ఈ విషయమై గతంలో మాణిక్యంపై ఉషారాణి రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేసింది. అప్పటి నుంచి మాణిక్యం కుటుంబం వదిలి వేరుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి 9 గంటల సమయంలో మృతురాలి తల్లి నలమాటి లక్ష్మి మనవడితో కుమార్తె ఇంటికి భోజనం పంపింది. సుమారు రాత్రి 11.30 గంటల సమయంలో మనవడు నిహంత్, మనవరాలు నిస్సి ఇద్దరూ కంగారుగా ఇంటి కొచ్చి అమ్మానాన్నలిద్దరూ గొడవపడ్డారని అమ్మమ్మకు చెప్పారు. అమ్మను నాన్న రాయితో అమ్మ తలపై నాప రాయితో కొట్టినట్టు వివరించారు. దీంతో ఇంటికి వెళ్లి చూడగా అల్లుడు మాణిక్యం అక్కడి నుంచి పరారయ్యాడు. ఉషారాణి ముఖం, తలపై తీవ్రమైన రక్తపు గాయాలై అపస్మారక స్థితికి చేరుకుంది. వెంటనే ఇరుగుపొరుగువారి సాయంతో ఉషారాణిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని అంగన్వాడీ టీచర్ మృతి

మరొకరికి తీవ్ర గాయాలు



ఘటనా స్థలంలో మేరిబాయి మృతదేహం



ఫైల్‌ఫొటో

కొవ్వూరు/రాజానగరం, జూలై 27(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా జాతీయ రహదారిపై గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ టీచర్ మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. కొవ్వూరు పట్టణంలోని 16వ వార్డు ఔరంగాబాద్‌కు చెందిన రాచర్ల మేరిబాయి (51) అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తుంది. ఆదివారం రాజానగరం సమీపంలోని పరిజర్లపేటలో ఉన్న సోదరుడి ఇంటికి వెళ్లింది. మరో సోదరుడు పోలవరం జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్‌గా పనిచేస్తున్న తాతపూడి విజయకుమార్‌తో కలిసి మోటారుసైకిల్‌పై కొవ్వూరు బయలుదేరారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న తరుణంలో మార్గమధ్యంలో హైవేపై గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోకి వచ్చేసరికి వారు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను లారీ వెనుక నుంచి బలంగా ఢీకొంది. మోటార్ సైకిల్‌పై కూర్చున్న మేరీబాయి పై నుంచి లారీ వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మరణించింది. శరీరం నుజ్జునుజ్జు అయ్యింది. సోదరుడు విజయకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మేరిబాయికి భర్త డేవిడ్ రాజు, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రాజానగరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఇథనాల్ ట్యాంకర్


రాజానగరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఇథనాల్ లోడుతో వెళ్తున్న ట్యాంకర్ తూర్పుగోదావరి జిల్లా జాతీయ రహదారిపై కలవచర్ల కూడలిలో ఆదివారం తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని ఢీకొంది. విశాఖపట్నం వైపు నుంచి ఇథనాల్ లోడుతో రాజమహేంద్రవరం వైపుగా వెళ్తున్న ట్యాంకర్ రాజానగరం వద్ద హైవేపై ఆగి ఉన్న లారీని ఢీకొంది. ట్యాంకర్ లారీ క్లీనర్‌కు స్వల్ప గాయాలు కాగా ట్యాంకర్ ముందు భాగం దెబ్బతిన్నది. ప్రమాదం జరిగిన వెంటనే ముందు జాగ్రత్తగా రాజమహేంద్రవరం నుంచి అగ్నిమాపక సిబ్బంది యంత్రం సహాయంతో క్యాబిన్‌ను పూర్తిగా నీటితో తడిపేశారు. ఈ సమయంలో హైవేపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ సిబ్బంది సహాయంతో ట్రాఫిక్‌ను నియంత్రించారు. పరిసర ప్రాంతాల వారికిగానీ ఏవిధమైన ప్రమాదం సంభవించక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

'జయలక్ష్మి సొసైటీ డిపాజిట్‌దారులకు న్యాయంచేయాలి'



సమావేశంలో పాల్గొన్న బాధితులు

అమలాపురం టౌన్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ది జయలక్ష్మి ఎంఏఎం కోఆపరేటివ్ సొసైటీ డిపాజిట్‌దారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాలకు చెందిన బాధితులు డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఏఎస్ఎన్ కళాశాల ప్రాంగణంలో జయలక్ష్మి సొసైటీ బాధితుల సమావేశం ఆదివారం నిర్వహించారు. 200మంది బాధితులు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. అమలాపురం బ్రాంచి బాధితుడు టీవీఎన్ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుత బోర్డులో జరుగుతున్న అవకతవకలను సభ్యులకు వివరించారు. స్టీరింగ్ కమిటీ కన్వీనర్ యారంకి రఘుభూషణ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బోర్డు సభ్యుల అసమర్థత వల్ల బాధితులకు నష్టం వాటిల్లిందన్నారు. తక్షణం బోర్డు సభ్యులు రాజీనామా చేసి కొత్త డైరెక్టర్లకు అవకాశం ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. గుళ్లపల్లి వెంకట్రామ్ మాట్లాడుతూ పారదర్శకత లేని ప్రస్తుత బోర్డు వల్ల బాధితులకు న్యాయం జరిగే అవకాశం లేదన్నారు. బాధితుల్లో ఇప్పటివరకు 80మంది డిపాజిట్‌దారులు చనిపోయారని వివరించారు. మిగిలిన బాధితులకైనా సత్వర న్యాయం జరిగేలా నూతన బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేని అమలాపురానికి చెందిన ఇద్దరు డైరెక్టర్లను తక్షణం రాజీనామా చేయాలని సమావేశంలో కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జోస్యుల స్వామిప్రసాద్, అల్లంరాజు గవర్రరాజుకుమార్, సభ్యులు చక్రవర్తి, బి.సుబ్బారావు, కస్తూరి రవికుమార్, పిల్లి గణేష్, బదిరీ నారాయణ తదితరులు ఉన్నారు.



భక్తులతో 'లోవ' కిటకిట

అమ్మవారికి ప్రత్యేక పూజలు, దర్శించుకుంటున్న భక్తులు



ఆలయానికి రూ.6.90 లక్షల ఆదాయం

తునిరూరల్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపుల్మ లోవ దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ప్రత్యేక క్యూలలో బారులు తీరి అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆరుబయట మామిడితోటలో దేవస్థానం ఏర్పాటు చేసిన గదుల్లో వంటావార్పులు చేసుకుని కుటుంబ సమేతంగా భోజనాలు చేశారు. ఆదివారం ఆలయానికి రూ.6.90 లక్షల ఆదాయం సమకూరినట్టు ఈవో విశ్వనాథరాజు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత


ఇద్దరి అరెస్ట్



అరెస్ట్ అయినవారితో పోలీసులు

గండేపల్లి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న పశువులను గండేపల్లి ఎస్ఐ శివనాగబాబు సిబ్బందితో పట్టుకున్నారు. తుని నుంచి చిలకలూరిపేట తరలిస్తుండగా తమకు వచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నామన్నారు. 4 ఆవుదూడలు, 12 ఎద్దు దూడలు తరలిస్తున్న అశోక్ లీలాండ్ వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



పెద్దాపురం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం నుంచి వడ్లమూరు వెళ్లే రహదారిలో వారపు సంత వద్ద పొదల్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని ఎస్ఐ వి.మౌనిక తెలిపారు. మృతుడి వయసు సుమారు 50 నుంచి 60 ఏళ్లు ఉంటుందని, ఆచూకీ తెలిసినవారు 9440904846, 9440904844 నెంబర్లకు ఫోను చేయాలని కోరారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

కోనసీమ జిల్లా రావులపాలెంలో ఘటన

నిందితుల చిత్రం విడుదల చేసిన పోలీసులు



పోలీసులు విడుదల చేసిన చిత్రం

రావులపాలెం, జూలై 27(ఆంధ్రజ్యోతి): మహిళ మెడలో బంగారు గొలుసు అపహరించుకుపోయిన సంఘటనపై రావులపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోనసీమ జిల్లా రావులపాలానికి చెందిన సత్తి రాజ్యలక్ష్మి స్థానిక కళావెంకట్రావు సెంటర్ సమీపంలో ఓ హోటల్ నిర్వహిస్తోంది. రోజులాగే మోటార్‌సైకిల్‌పై ఆమె ఇంటికి తిరిగి వెళ్తుండగా ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఆదిలక్ష్మీనగర్ మూడో వీధిలో ఉన్న బంధువుల ఇంటి వద్ద బైక్ పార్క్ చేస్తుండగా ఆ సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆమె మెడలో సూత్రాలతో ఉన్న బంగారు గొలుసు లాక్కుని పరారయ్యారు. దాని బరువు 5 కాసులు ఉంటుందని, జరిగిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ శేఖర్‌బాబు పేర్కొన్నారు. సంఘటన జరిగిన ప్రాంతం వద్ద సీసీ కెమెరా ఫుటేజీలు సేకరించారు. ఇద్దరు వ్యక్తులను గొలుసు లాక్కుని పరారైనట్టు గుర్తించి వారి చిత్రాన్ని విడుదల చేశారు. ఈ వ్యక్తులు ఎవరికైనా కనిపిస్తే వెంటనే 9440796567కు సమాచారం అందించాలని సీఐ కోరారు.

బీచ్ రోడ్డు.. రాళ్లే చూడు..

కాకినాడలో జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి వాకలపూడి వరకు బీచ్‌రోడ్డు కోతకు గురవుతుంది. సముద్ర అలల ధాటికి రహదారి మొత్తం చెదిరిపడిన రాళ్లే కనిపిస్తున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది తప్పడంలేదు.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కాకినాడ



ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

రాజమహేంద్రవరం

ఈ నెల 30 వరకు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాజమహేంద్రవరంరూరల్, జూలై 27(ఆంధ్రజ్యోతి): రూరల్‌మండలం తొర్రేడు జీహెచ్‌సీ సబ్‌స్టేషన్ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు నిమిత్తం ఈనెల 30వరకు తొర్రేడు టిడ్కోగృహాలు, వెంకటనగరం గ్రామాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, ఏజీఎల్ మోటార్ల సర్వీసులకు ఉదయం 5గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ఊరట

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

రాజమహేంద్రవరంరూరల్, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఊరటగా ఉంటుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 147 మంది లబ్ధిదారులకు రూ.కోటి 88 లక్షల 91 వేల 144 అందజేశామన్నారు. రూరల్ నియోజకవర్గం పరిధిలో 33 మందికి రూ.41.66 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు గోరంట్ల నివాసంలో లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు బాధితులకు అండగా సీఎంఆర్‌ఎఫ్ ఉంటుందన్నారు. కష్ట సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవరావు, కడియం ఎంపీపీ ప్రసాద్, వాసిరెడ్డి రాంబాబు, గంగిన హనుమంతరావు, యానాపు ఏసు, మత్యేటి ప్రసాద్, నున్న కృష్ణ, కామిని భాస్కరరావు, భీమరశెట్టి రమేష్, దండమూడి బాపినీడు, మన్యం నరేంద్రనాథ్, కొత్తపల్లి సత్యనారామణ తదితరులు పాల్గొన్నారు.



ముంపు ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

ముంపు సమస్యను పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 27(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో ముంపు బారిన పడుతున్న ప్రాంతాల్లో సమస్యలకు పరిష్కారం చూపేందుకే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. స్థానిక 36, 39 డివిజన్లు తుమ్మలోవ ప్రాంతాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించారు. నాణ్యతగా నిర్మాణ పనులు పూర్తిచేయాలన్నారు. నగర సుందరీకరణతో పాటు ప్రధాన రహదారులతో అనుసంధానమైన రోడ్లు, పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీడీపీ నాయకులు యాళ్ళ ప్రదీప్, తంగెళ్ళబాబీ, కరగాని వేణు తుళ్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు వినతి..

ఆటోమెటిక్ పిట్‌నెస్ టెస్టింగ్ విధానంతో రోడ్డు రవాణా వాహనాల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని.. ఈ విధానంలో మార్పులు చేయాలని కోరుతూ రాజమహేంద్రవరంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరిలను ఏపీ ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ జేఏసీ అధ్యక్షుడు ముచ్చికర్ల సత్యనారాయణ బృందం కలిసి వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబు, రవాణాశాఖమంత్రి దృష్టికి సమస్యలను తీసుకువెళ్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆదినారాయణబాబా,దొమ్మేటి సోమశంకర్రావు, జెండా సత్యనారాయణ, ఏపీ సత్యనారాయణ దేవుడు జనపరెడ్డి కుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ రాము సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



విద్యార్థులకు బహుమతులందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి,పారిశ్రామికవేత్త ఉపేంద్రరెడ్డి

అనపర్తి, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : అనపర్తిలో వైద్య సేవలందించి ఎంతో మందికి ప్రాణదానం చేయడమే కాకుండా విద్యపై ఉన్న మక్కువతో డాక్టర్ పోతంశెట్టి రామారెడ్డి (రాము డాక్టర్) విద్యాభివృద్ధికి చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తిలోని కేపీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి హాజరై మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరమన్నారు. త్వరలోనే పాఠశాలకు సైకిల్ షెడ్, ప్రధాన రహదారి సీసీ రోడ్డు నిర్మాణం, అదనపు గదుల నిర్మాణాల వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పాఠశాలలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు డాక్టర్ రాము జయంతిని పురస్కరించుకుని బహుమతులు అందజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త దాత తేతలి ఉపేంద్రరెడ్డిని ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాము తనయుడు హైదరాబాద్ శ్రీనివాస ఈఎన్‌టీ రీసెర్చ్ సెంటర్ అధినేత డాక్టర్ జానకిరామారెడ్డి, తమలంపూడి సుధాకరరెడ్డి, మల్లిడి ఆదినారాయణరెడ్డి, దత్తుడు శ్రీను, కర్రి శేషారత్నం, కొవ్వూరి అప్పారెడ్డి, తమలంపూడి సత్తిరెడ్డి, ఒంటిమి సూర్యప్రకాష్, ఎంఈవో నల్లమిల్లి సత్తిరెడ్డి, హెచ్‌ఎం కె.సుజాత పాల్గొన్నారు.



నూతన కమిటీని అభినందిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

తంటికొండ దేవస్థానం చైర్మన్‌గా అచ్చన్నదొర

గోకవరం, జూలై27(ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం తంటికొండ గ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవ స్థానం చైర్మన్‌గా బదిరెడ్డి అచ్చన్నదొర నియమితులయ్యారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దేవస్థానానికి సంబంధించిన నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. తంటి కొండకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బదిరెడ్డి అచ్చన్నదొర చైర్మన్‌గా, సుంకర వీరమణి,ఏగి దుర్గాదేవి, నాగులపాటి అరుణకుమారి, చింతల నాగేశ్వరరావు, బొట్టా రామకృష్ణ, వసుమర్తి సత్యకళ, సప్పిడి పెంటరాజు, మల్ల అమ్మాజీ, వల్లూరి ప్రసాద్, మడకం పద్మ సభ్యులగా, దేవస్థానం పురోహితులు పెద్దింటి దత్త ఎక్స్ అఫీషియో మెంబరుగా నియమితులయ్యారు. దేవస్థానం సభ్యులు ఆదివారం స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన చైర్మన్ అచ్చన్నదొర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నెహ్రూ, టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా పలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నవీన్ పేర్కొన్నారు. కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ అభినందించారు.



కడియం, జూలై 27(ఆంధ్రజ్యోతి): కడియం మండలం దామిరెడ్డిపల్లి రోడ్డు భారీ గోతులతో వర్షం వస్తే మోకాలిలోతు నీటితో రాకపోకలు సాగించేందుకు ప్రజలు నానా యాతన పడేవారు. కూటమి అధికారంలోకి రావడంతో గ్రామ సర్పంచ్ ముద్రగడ సత్యస్వరూప, ఉపసర్పంచ్ ముద్రగడ జమీ దంపతులు పట్టుదలతో రోడ్డుకు నిధులు మంజూరు చేయించాలని రాజమహేంద్రవరంరూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులకు లేఖల ద్వారా రోడ్డు నిర్మించాలని విన్నవించారు.ఈ మేరకు ఎమ్మెల్యే గోరంట్ల బు చ్చయ్యచౌదరి చొరవతో రూ.కోటి 80లక్షల నిధు లు మంజూరు చేయించారు.ఈ నిధులతో కిలో మీటరు మేర రోడ్డుకు పరిష్కారం లభించిం ది. ఈ రోడ్డు పనులకు ఇటీవల ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి,మంత్రి కందుల దు ర్గేష్,ఎంపీ పురందేశ్వరిలు శంకుస్థాపన చేశారు.

దారి చూపింది!

దామిరెడ్డి పల్లి రోడ్డు పనులు ఆరంభం



కిలోమీటరు పొడవు, 24అడుగుల వెడల్పు విస్తరిస్తున్నారు. నాలుగు అంగుళాల మందంతో డ్రైలీన్ సిమెంట్ కాంక్రీట్ వేస్తారు. దానిపై మరలా ఎనిమిది అంగుళాల మందంతో సిమెంట్ కాంక్రీట్ పేవ్‌మెంట్ నిర్మాణం చేపడతారు.

వర్షం వస్తే.. చెరువులను తలపించేది..

ఎంతో కాలంగా మా గ్రామంలో మెయిన్‌రోడ్డు పాడైంది. భారీగా గోతులు పడి వర్షం వస్తే చెరువులు తలపించేలా ఉండేది. ఈ రోడ్డులో ప్రయాణించాలంటే గ్రామస్థులతో పాటు అటు మురమండ, వీరవరం, ఇటు జేగురుపాడు, మాధవరాయుడుపాలెం తదితర గ్రామాల ప్రజలు ఇబ్బం దులు పడేవారు. కూటమి ప్రభుత్వం రూ.కోటి 80లక్షల నిధులు మంజూరు చేసింది.దీంతో నిర్మాణ పనులు చేస్తున్నాం.

ముద్రగడ సత్యస్వరూప - సర్పంచ్, ముద్రగడ వీరేష్ (జమీ) - ఉపసర్పంచ్

ఎయిడెడ్ ఉపాధ్యాయ నియామక పరీక్షకు 426 మంది హాజరు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 27(ఆంధ్రజ్యోతి): ఎయిడెడ్ ఉపాధ్యాయ నియామకానికి ఆదివారం నిర్వహించిన పరీక్షలకు 426 మంది హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు గ్రామంలోని ఎస్తేర్ ఆగ్నిస్‌రెసి డెన్షియల్ ఎయిడెడ్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఖాళీగాఉన్న ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఎయిడెడ్ పోస్టలకు 1249 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని ఈ పరీక్ష ఆదివారం రాజమహేంద్రవరంలోని రాజీవ్‌గాంధీ కళాశాలలోను, కాకినాడ అచ్యుతపురం సెంటర్‌లోను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు రాజమహేంద్రవరంలో 245 మంది, కాకినాడలో 181 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్షల కేంద్రాలను విద్యాశాఖ ఆర్‌జేడీ పరిశీలించారని, పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీఈవో తెలిపారు.

ఇస్కాన్‌లో ఉచిత వైద్యశిబిరం

రాజమహేంద్రవరంకల్చరల్, జూలై27(ఆంధ్రజ్యోతి): స్థానిక గౌతమ్ ఘాట్, ఇస్కాన్ మందిరంలో మద్దుకూరి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ నుంచి డాక్టర్లు హారిక, ప్రియంవద, శ్రీ శక్తి హాస్పిటల్ నుంచి జి.శక్తి నరసింహ, ట్రై ఓ డెంట్ నుంచి జయ భారతి, యూనివర్సల్ హాస్పిటల్ నుంచి ఆరుమిల్లి రాజేంద్రబాబు, హర్షిణి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి సత్యేంద్ర కుమార్, రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో, బీఎండి,కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 300 మందికి ఉచిత మందులు పంపిణీ చేశారు.

నేడు గోకవరంలో పీజీఆర్‌ఎస్‌కు కలెక్టర్ ప్రశాంతి

గోకవరం, జూలై27(ఆంధ్రజ్యోతి):గోకవరం తహశీల్దారు కార్యాలయంలో ఈనెల 28వ తేదీ (సోమవారం)న నిర్వహించనున్న ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్‌ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హాజరుకానున్నారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు కలెక్టర్ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తారని ఎంపీడీవో గోవిందు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గోవిందు విజ్ఞప్తి చేసారు. ఎంపీడీవో కార్యాలయానికి మరమ్మత్తులు నిర్వహిస్తుండడం వల్ల తహశీల్ధారు కార్యాలయంలో పీజీఆర్‌ఎస్ నిర్వహిస్తున్నామన్నారు.

ఎస్టీయూ మండల నూతన అధ్యక్షుడిగా రమణశర్మ



ఎస్టీయూ మండల నూతన కార్యవర్గం

గోకవరం, జూలై 27(ఆంధ్రజ్యోతి): ఎస్టీయూ మండల నూతన అధ్యక్షుడిగా రమణశర్మ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఎస్టీయూ మండల సమావేశం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు జె.డి.ఐ.జె. డానియల్‌బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ సమావేశంలో ఎస్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బి.రామకృష్ణ, అధ్యక్షుడిగా ఒ.రమణశర్మ, ఉపాధ్యక్షుడిగా కె.వరలక్ష్మి, ఎం.వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కె.నాగేంద్రబాబు, ఆర్థిక కార్యదర్శిగా రామచంద్రుడు, గౌరవ సలహాదారుడిగా సీహెచ్.చినవీర్రాజు, అసోసి యేట్ అధ్యక్షుడిగా కె.రామకృష్ణ, ఆర్.కృష్ణవేణి, మహిళా కన్వీనర్‌గా కె.విజయకుమారి, అదనపు ప్రధాన కార్యదర్శిగా కె.కుమారి, అభయ్ కన్వీనర్‌గా సీహెచ్.వెంకట్రావు, జిల్లా కౌన్సి లర్స్‌గా ఎస్.రామకృష్ణ, వర్ధినీకృష్ణ, కార్యదర్శులగా షేక్ రుజ్వాన్ ఖాతూన్, వి.విజయశ్రీ, సింహచలంను నియమించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు డానియల్‌బాబు మాట్లాడుతూ ఇటీవల బదిలీయైన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించా లని, యాప్‌ల భారం తగ్గించాలని, పీ4 రిజిస్ట్రేషన్ చేయాలని ఉపాధ్యాయులను ఒత్తిడి చేయడం సరికాదని, వెంటనే ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

జాతీయ చిత్రకారుడు భగీరథ జయంతి



స్థానిక చందావారి సత్రంలో అడిషనల్ ఎస్పీ చిత్రపటం అందజేస్తున్న ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరంకల్చరల్, జూలై27 (ఆంధ్రజ్యోతి): ఆదివారం జాతీయ చిత్రకారుడు భగీరథ 125జయంతి సందర్భంగా స్థానిక మెయిన్‌రోడ్‌లోగల చందా వారి సత్రంలో ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను తూర్పుగోదావరిజిల్లా ఎడిషినల్ ఎస్పీ మురళీకృష్ణ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన చిత్రోత్సవం ద్వారా చిత్రకళా రంగం పట్ల ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకుందని గుర్తుచేశారు. ఏఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ కళాకారులు తమ ప్రతిభను చాటుకొనేందుకు భగీరథ ఆర్ట్ ఫౌండేషన్ సరైన వేదికని ప్రశంసించారు. ప్రకృతి చిత్రాలలో ఖ్యాతిపొందిన భగీరథ కేవలం చిత్రకారులే కాదని, అనేక శతకాలు రచించిన కవి అని అధ్యక్షుడు సన్నిధానం శాస్త్రి వెల్లడించారు. భగీరథ ఫౌండేషన్ నిర్వహించిన జాతీయ చిత్ర పోటీలలో ఐదారేళ్ల బాలురు బహుమతులు పొందడం ఆశ్చర్యం కలిగించిందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. విజేతలకు ఆదిరెడ్డి శ్రీనివాస్, మురళీకృష్ణ, అరుణ్‌కుమార్, సన్నిధానంశాస్త్రి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి ఎన్‌వీపీఎస్ లక్ష్మి, తారా నగేష్, కురసాల సీతారామస్వామి పాల్గొన్నారు.

కోట సత్తెమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటసత్తెమ్మ అమ్మవారు

నిడదవోలు, జూలై 27(ఆంధ్రజ్యోతి): నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో ఉన్న కోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ధూపహారతి, నిత్యార్చనా, లలితా పారాయణం, సహస్రనామ కుం కుమ పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి క్షీరనివేదన మహా నివేదన చేశారు. అనంతరం ప్రత్యేక పూల అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైనరోజు కావడంతో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కళకళలాడింది. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అమ్మవారి దర్శనం కలుగజేశారు. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక దర్శనం ద్వారా రూ.30,560 అన్నదాన విరాళాల ద్వారా రూ.2270, ప్రసాద విక్రయాల ద్వారా రూ.24,800, పూజా టికెట్లు, ఇతర టికెట్ల ద్వారా రూ.43,636 మొత్తం 1,01,226 రూపాయలు ఆదాయం లభించినట్లు దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్యప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ తెలిపారు.

●అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి అయితం కనకయ్య, లక్ష్మీగార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అయితం గంగాధర్, భవాని, అయితం శివయ్య, కుమరిలు లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు.

శ్రావణ శుక్రవారాలలో సామూహిక కుంకుమార్చనలు

దివాన్‌చెరువు, జూలై27 (ఆంధ్రజ్యోతి): పవిత్ర శ్రావణమాసం సందర్భంగా ప్రతీ శుక్రవారం లక్ష్మీదేవి అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు జరుపుతున్నట్లు స్థానిక డీవీవీ రాజు టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి రాధాకృష్ణమాచార్యులు ఆదివారం తెలిపారు. ఆలయంలో శుక్రవారం సాయంత్రం 5గంటల నుంచి ఈ సామూహిక కుంకుమార్చనలు జరుగుతాయన్నారు. అలాగే ప్రతీ శుక్రవారం ఉదయం 7గంటల నుంచి అమ్మవారికి పూర్ణాభిషేకం జరుగుతుందని చెప్పారు. ప్రతీరోజూ లక్ష్మీదేవికి సహస్రనామపూజ జరుగుతుందనితెలిపారు.

తెలంగాణ కంటే మెరుగైన కుల, జనగణన జరగాలి

● పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్

రాజమహేంద్రవరం సిటీ, జూలై 27(ఆంధ్రజ్యోతి): దేశంలో కుల గణన జరగాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన పోరాట ఫలితంగానే ఈరోజు అన్ని ప్రాంతాలు కులగణనపై దృష్టిపెట్టాయని పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్‌లూథర్ అన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కులగణన జరిగితేనే ఎస్సీ, ఎస్టీ ఓబీలు, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో అద్భుతమైన ప్రశ్నావళితో డేటా తీశారని దాని కంటే మేలైన రీతిలో జన కుల గణన ఆంధ్రప్రదేశ్‌లో జరగాలన్నారు.

సిలిండర్ నుంచి మంటలు

● త్రుటిలో తప్పిన ప్రమాదం

● రూ.లక్ష ఆస్తినష్టం

కోరుకొండ, జూలై 27(ఆంధ్రజ్యోతి): కోరుకొండ మెయిన్ బజార్ శ్రీలక్ష్మీనరసింహస్వామి గుడికి వెళ్లే రోడ్డులో ఒక ఇంటిలో గ్యాస్ సిలిండర్‌వల్ల మంటలు వ్యాపించడంతో అందరూ పరుగుతీశారు. ముమ్మిడివరపు నరసింహారావు అద్దెకు ఉంటున్న ఈ ఇంటిలో సంఘన జరిగింది. నరసింహారావు స్టౌవ్ వెలిగించి కొద్ది సేపటికే మంటలు వ్యాపించడతో పేలుతుందనే భయంతో పరుగులు తీశారు. మంటలు పెద్దఎత్తున వ్యాప్తించడంతో నరసింహారావుకు చెందిన టెంట్ సామాన్లు కాలిపోయి సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం కలిగింది. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు. ఆదివారం మధ్యాహ్నమే కొత్త సిలిండర్ అమర్చినట్లు, మంటలు ఎందుకు వ్యాపించాయో అర్థం కాలేదని నరసింహారావు పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ సందర్శించారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చిమంటలు అదుపుచేయడంతో పెను ప్రమాదం తప్పింది

ఆత్మహత్యాయత్నం నుంచి మహిళను కాపాడిన పోలీసులు

ధవళేశ్వరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని టిడ్కో గృహ సముదాయంలో నివాసం ఉంటున్న 25 సంవత్సరాల గృహిణి కుటుంబ సమస్యలవల్ల ఆత్మహత్యాయత్నం చేస్తే విషయం తెలిసిన ధవళేశ్వరం పోలీసులు సకాలంలో వెళ్లి ఆమెను రక్షించారు. వివరాల్లోకి వెళితే కుటుంబ సమస్యలతో జీవితంపై విరక్తి చెందిన మహిళ తన బంధువులకు ఫోన్‌చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పింది. దీంతో బంధువులు 112 కు ఫోన్‌చేసి జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. ఎస్పీ నరసింహ కిషోర్ అందించిన సమాచారతో ధవళేశ్వరం సీఐ టి.గణేష్ సకాలంలో స్పందించి హుటాహుటిన కానిస్టేబుల్ వెంకటేష్‌ను ఆమె ఇంటికి పంపించారు. అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్ వెంకటేష్ ఇంటి తలుపులు పగలకొట్టి ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేస్తున్న మహిళను కిందకు దించి ఆమె బంధువుల సహకారంతో ఆసుపత్రికి తరలించి ప్రాణాలను రక్షించారు. సకాలంలో స్పందించిన ధవళేశ్వరం సీఐ గణేష్‌ను, మహిళ ప్రాణాలు కాపాడిన వెంకటేష్‌ను, సమాచారం అందించిన కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కొత్తూరు, ఎల్‌ఎన్‌పురం గురుకులాల్లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

అనపర్తి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): అనపర్తి శివారు కొత్తూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యలో మిగిలిన ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎమ్ రాజు తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో 5 సీట్లు, సీనియర్ ఇంటర్ ఎమ్‌పీసీలో 6 సీట్లు, సీనియర్ ఇంటర్ బైపీసీలో 39 సీట్లుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆశక్తి కలిగిన అభ్యర్దులు జూలై 28న కళాశాల పనివేళల్లో సంప్రదించాలని ఆయన కోరారు. అదే విదంగా లక్ష్మీనరసాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. 6,7,8,9 తరగతులలో పరిమితంగా ఉన్న సీట్ల భర్తీకి గతంలో ఎంట్రన్స్ పరీక్ష వ్రాసిన వారు, రాయని ఎస్టీ అభ్యర్దులు ఈనెల 28న నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. అదే విదంగా 5వ తరగతి ఇంటర్ మొదటి సంత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

నేటి నుంచి బంగారు వరలక్ష్మి-3 కార్యక్రమం

● 1200 మందికి అర గ్రాము బంగారు రూపులు

● విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల

రాజమహేంద్రవరం సిటీ/కోరుకొండ, జూలై 27(ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం వరలక్ష్మీవ్రత కార్యక్రమాలను పురస్కరించుకుని నేటి నుంచి వచ్చేనెల 6వ తేదీ వరకు మూడు నియోజకవర్గాలలో బంగారు వరలక్ష్మి కానుక-3 కార్యక్రమం నిర్వహిస్తున్నామని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు తెలిపారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా గత రెండేళ్ళ నుంచి బంగారు వరలక్ష్మి కానుక 1, 2 కార్యక్రమాలు నిర్వహించానని ఇప్పుడు మూడో ఏడాది కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. పేర్లు నమోదు చేసుకున్న మహిళలకు డ్రా తీసి బంగారు రూపులను అందిస్తామన్నారు. ఈనెల 28న గోకవరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. 29న గోకవరంలోనే రూరల్ వారికి, 30న కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలోను, ఆగస్టు2న కోరుకొండ సుబ్రహ్మణేశ్వరం ఆలయం ఎదురుగా, ఆగస్టు 3న సీతానగరం మండలం ఇందుకూరుపేట హైస్కూల్‌వద్ద, 4న రంపచోడవంలో ఉద యం, అడ్డతీగలలో సాయంత్రం, 5న సీతానగరం రాజుగారి గార్డెన్స్‌లో, 6న రాజానగరం మాదవీ కళ్యాణమండపంలో డ్రా తీసి అన్ని సెంటర్లలో కలిపి మొత్తం 1200 మంది మహిళలకు అర గ్రాము చొప్పున బంగారు వరలక్ష్మి రూపులను అందిస్తామన్నారు. దీనికోసం తనకు రూ.60లక్షలు ఖర్చు అవుతుందన్నారు. అదేవిధంగా మరొక పది లక్షలు భోజన, వసతి సదుపాయాలకు ఖర్చుచేస్తున్నానని చెప్పారు. సమావేశంలో కోరుకొండ సొసైటీ అధ్యక్షుడు నాగా రమేష్, నాగా వీరాంజలి పాల్గొన్నారు.

నిండు గోదావరి

ధవళేశ్వరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి వచ్చి చేరుతున్న వరదతో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. కాటన్ బ్యారేజ్ నుంచి ఆదివారం ఉదయం 5.46 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. అయితే సాయంత్రానికి ఉధృతి మరింత పెరగడంతో కాటన్ బ్యారేజ్ మొత్తం 175 గేట్లను 1.5 మీటర్లు పైకి ఎత్తి 6,18,044 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదైంది. ఎగువన అన్ని ప్రాంతాల్లో గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. భద్రాచలం వద్ద 35.60 అడుగుల వరకు పెరిగిన నీటిమట్టం ఆపై తగ్గుముఖం పట్టి ఆదివారం సాయంత్రానికి 34.60 అడుగులకు చేరుకుంది. దీంతో సోమవారం వరద మరింత పెరిగే అవకాశం ఉంది.


ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి ఉధృతి



పేదల కడుపు.. కందినది!

- 4 నెలలుగా అందని కందిపప్పు
- ఆగస్టు నెల రేషన్‌లోనూ నిరాశే
- ఇంకనూ ఖరారు కాని టెండర్లు

కలెక్టరేట్(కాకినాడ), జూలై 27 (ఆంధ్రజ్యోతి): చాలా కాలంగా పేదింటికి కందిపప్పు దూరమైంది..గత వైసీపీ ప్రభుత్వంలో కందిపప్పు సరఫరా నిలిచిపోయింది..ఆ ప్రభు త్వంలో ఇచ్చినా అరకొరగానే ఉండేది.అయితే కూటమి ప్రభుత్వంలో కందిపప్పు తప్పనిసరిగా సరఫరా చేస్తారని అంతా ఆశించారు. అయితే అదీ నిరాశగానే మారింది. ఎందు కంటే గత నాలుగు నెలలుగా రేషన్ దుకాణాల్లో కందిపప్పు పంపిణీ జరగడం లేదు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 15 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. కాకినాడ జిల్లాలో 6 లక్షల 54 వేల రేషన్‌కార్డులు ఉన్నాయి. వీరికి నెలకు 300 మెట్రిక్ టన్నులు కందిపప్పు కేటాయించాలి. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 3 లక్షల 75 వేల రేషన్‌కార్డులు ఉన్నాయి.వీరికి 200 మెట్రిక్ టన్నుల కందిపప్పు కేటాయించాలి.తూర్పుగోదావరి జిల్లాలో 5 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి.వీరికి 300 మెట్రిక్ టన్నులు కావాలి. మొత్తంగా మూడు జిల్లాలకు కలిపి 800 మెట్రిక్ టన్నులు కందిపప్పు పంపిణీ నిమిత్తం ప్రభుత్వం సరఫరా చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత కాలం క్రమం తప్పకుండా కందిపప్పును ప్రజా పంపిణీ వ్యవస్థలో అందజేసింది. కానీ నాలుగు నెలలుగా కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. అమరావతిలో కంది పప్పు టెండర్లు ఖరారు కాకపోవడంవల్ల సరఫరా నిలిచి పోయిందని అధికారులు అంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ చౌకధరల దుకాణాలకు ఎప్పుడు సరఫరా అవుతుందో చెప్పలేక పోతున్నారు. రేషన్ దుకాణాల్లో కిలో కందిపప్పు రూ.67కే లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.100 నుంచి రూ.110 వరకు ధర పలుకుతోంది. ఆగస్టులోనైనా పంపిణీ జరుగుతుం దని లబ్ధిదారులు ఆశగా చూస్తు న్నారు. వచ్చే నెలలో కూడా కందిపప్పు సరఫరా అయ్యే పరిస్థితి కనిపించడం లేదని అధికారులు అంటున్నారు.గత వైసీపీ ప్రభు త్వంలో ఒక నెల కంది పప్పు ఇస్తే రెండు నెలలు కోత విధించేవారు.కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా పంపిణీ చేసినప్పటికీ నాలుగు నెలలుగా కంది పప్పు సరఫరాకావడంలేదు. కాకినాడ జిల్లా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మేనేజర్ దేవుల నాయక్‌ను సంప్రదించగా ఈ నెల కంది పప్పు కేటాయింపులు జరగలేదన్నారు. దీంతో ఆగస్టులో అందే పరిస్థితి కానరావడంలేదు.



అమ్మబడును!

అమ్మతనానికో రేటు

మీకు ఆడబిడ్డ కావాలా..? మగ బిడ్డ కావాలా..? లేదంటే ఒకేసారి అయిపోతోంది.. కవల పిల్లలు కావా లా? మగ బిడ్డకైతే ఒక రేటు.. ఆడ బిడ్డకైతే మరో రేటు.. కవల పిల్లలకైతే ఒక రేటు.. ఇలా అమ్మత నానికి రేటు కట్టేశారు.. వైద్యం పేరుతో దందాకు తెర లేపారు.. ఇష్టానుసారం దోచేస్తున్నారు. ఇది ఎంత వరకు కరెక్ట్ అనేది దంపతులు కూడా ఆలోచించుకో లేకపోతున్నారు. పిల్లలు కావాలనే ఆశతో వాళ్లు ఏం చెబితే దానికి ఊకొడుతూ లక్షలు పోస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం/ రాజమహేంద్రవరం అర్బన్)

అమ్మతనానికో రేటు పెట్టేశారు.. ఇష్టానుసారం అమ్మేస్తున్నారు.. ఐవీఎఫ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా.. ఒక్కో జంట నుంచి రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ లాగేస్తున్నా చూస్తూ ఊరుకుంటున్నారు. పిల్లలు కావాలనే ఆశతో వస్తున్న దంపతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు.. అయినా అడిగే నాథుడు లేడు..పట్టించుకునే పెద్దాయన లేడు..ఎవరు ఎంత చెబితే అంత.. సికింద్రాబాద్‌లోని ఒక సంతాన సాఫల్యత కేంద్రం లో జరిగిన ఘరానా మోసం ఉమ్మడి జిల్లాలో ప్రకంపనలు రేపుతోంది. మారిన జీవనశైలి కారణంగా నగరాలు, పట్టణాల్లో 30 నుంచి 40 శాతం మంది దంపతులు సంతాన లేమితో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇటువంటి వారి సంఖ్య పెరుగుతోంది.ఇదే ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. పిల్లల కోసమని తమ వద్దకు వచ్చేవారిని వారి అండాలు, శుక్రకణాలతోనే సంతానం కలుగుతుందని చెప్పి అక్రమ మార్గాల్లో దాతలవి వినియోగిస్తూ లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నారు.

బలహీనతను క్యాష్ చేసుకుని..

పిల్లలు పుట్టలేదని సంతాన సాఫల్య కేంద్రాల వద్దకు వచ్చేవారి బలహీనతను క్యాష్ చేసుకుంటున్నారు. ముందుగా పలు పరీక్షల పేరుతో దందా ఆరంభమవుతుంది.పరీక్షలకే రూ.లక్ష వరకూ లాగేస్తారు. సంతానం కోసం వచ్చే వారి నుంచి రెండు నుంచి మూడేళ్ల పాటు వీలైనంత ఎక్కువ సొమ్ములు లాగడమే లక్ష్యంగా ఎక్కువ కేంద్రాలు నడుస్తున్నాయి. వచ్చిన దంపతులకు వారి వీర్యకణాలు, అండాలు వినియోగిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న కేంద్రాలు అసలు విషయాన్ని వారికి చెప్పకుండా మోసాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలున్నాయి. హైదరాబాద్‌లోని సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్‌లో ఇదే జరిగింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 50 కేంద్రాలు ఉండగా కొన్ని కేంద్రాలు ఇదే పద్ధతి అవలంభిస్తున్నాయి. ఆరోగ్యంగా ఉన్న పురుషుల నుంచి వీర్యకణాలు,మహిళల నుంచి అండాలు సేకరిస్తున్నారు. వైద్యానికి వచ్చే దంపతుల అండాలు, వీర్యకణాలు సేకరించి ఏది లోపం ఉంటే అది తీసేసి వేరే వారిది వినియోగించి ఐవీఎఫ్ పద్ధతిలో ఫలదీకరించి మహిళ గర్భాశయంలో ప్రవేశపెడుతున్నారు.విషయం తెలిసినా చాలా మంది బయటకు చెప్పుకోలేకపోతున్నారు.ఇదే సమయంలో వీర్యకణాలు, అండం సేకరించే యువతీ, యువకులకు మితిమీరి ఇంజక్షన్లు చేయడంతో వారు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.

పర్యవేక్షణ లేక.. ఇష్టారాజ్యం..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని నగరాలు, పట్టణాల్లో ఉన్న సంతాన సాఫల్యకేంద్రాలు, ఐవీఎఫ్, ఐయూఐ, టెస్ట్‌ట్యూబ్ సెంటర్ల నిర్వహణపై సరైన పర్యవేక్షణ, నియంత్రణ లేదనే విమర్శలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఈ కేంద్రాలన్నీ జాతీయ, రాష్ట్రస్థాయిలో అనుమతులు, లైసెన్సులు తీసుకోవాల్సి ఉంటుంది. దాతల వీర్యకణాలు,అండం వినియోగిస్తే అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ, రెగ్యులైజేషన్ యాక్ట్ ప్రకారం లైసెన్సు తీసుకుని వాటి మార్గదర్శకాలకు లోబడి కేంద్రాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎక్కువ కేంద్రాలు ఈ నిబంధనలు పాటించడం లేదు.అయినా ఇప్పటి వరకూచర్యలు లేవు. కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించి మో సాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

- ఫెర్టిలిటీ మాటున కాసుల వేట
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వైనం
- ఉమ్మడి జిల్లాలో 50 కేంద్రాలు
- పిల్లల కోసం రూ.లక్షల్లో వసూళ్లు
- పేరుకే ఐయూఐ, ఐవీఎఫ్
- మోసపోతున్న దంపతులు
- సికింద్రాబాద్ ఘటనతో ప్రకంపన

ఏమిటీ ఐవీఎఫ్, ఐయూఐ

పిల్లల కోసం వచ్చే దంపతులకు ఫెర్టిలిటీ, సంతాన సాఫల్య కేంద్రాల్లో రెండు రకాల పద్ధతులను అవలంబిస్తారు. మహిళల గర్భాశయంలో ఆపరేషన్ చేయడానికి వీలులేని చిన్నచిన్న కణుతులు లేదా సమస్యలు ఉండడం, గర్భాశయ ముఖద్వారం వద్ద చర్మం మందంగా ఉండడం, పురుషుల వీర్యకణాల్లో కదలిక తక్కువగా ఉండడం, అన్నీ సక్రమంగా ఉన్నా ఫలదీకరణ పూర్తిస్థాయిలో జరగకపోవడం వంటి సమస్యలు ఉన్న వారికి పిల్లలు పుట్టడానికి ఐయూఐ(ఇంట్రా యుటిరైన్ ఇన్‌సెమినేషన్), ఐవీఎఫ్(ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) పద్ధతులు పాటిస్తారు. ఐయూఐలో భర్త నుంచి సేకరించిన వీర్యకణాలను శుభ్రపరచి భార్య అండం విడుదలయ్యే సమయంలో నేరుగా గర్భాశయంలోకి పంపిస్తారు. ఐవీఎఫ్‌లో ల్యాబ్‌లో ఫలదీకరణ చేసి ప్రవేశపెడతారు. ఇలా చేసినందుకు లక్షల్లో ఖర్చు చేయాల్సి ఉంటుంది. సింగిల్, డబుల్, ట్రిపుల్ సిట్టింగ్‌లు అంటూ ఉమ్మడి జిల్లాలో కనీసం రూ.3 లక్షలు నుంచి రూ.5 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయి. కచ్చితంగా సంతానం అంటూ కొన్ని సెంటర్లు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలు వరకూ ఫీజులు నిర్ణయించాయి.



సంతానలేమితో బాధపడుతున్న దంపతులే టార్గెట్‌గా ఇప్పుడు టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్లు, ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సెంటర్లు, సంతాన సాఫల్యత కేంద్రాలు ఇలా రకరకాల పేర్లతో వ్యాపార దందాకు తెరలేపాయి. వీటిల్లో అతి తక్కువ కేంద్రాలు మాత్రమే సంతానం కోసం వచ్చిన దంపతులకు అన్ని విషయాలు వివరించి, వారి అండాలు, వీర్యకణాలు సేకరించి ల్యాబ్‌లో ఫలదీకరించి మహిళల అండా(గర్భా)శయంలోకి ప్రవేశపెట్టడం ద్వారా సంతానభాగ్యం కల్పిస్తున్నారు.ఉమ్మడి జిల్లాలోని కాకినాడ,రాజమహేంద్రవరం, అమలాపురం తదితర ప్రాంతాల్లో పదుల సంఖ్యలో ఫెర్టిలిటీ సెంటర్లు ఉన్నాయి.ఉమ్మడి జిల్లా నుంచి ఎక్కువ మంది వైజాగ్ హైదరాబాదులోని కేంద్రాలకు వెళ్తున్నారు.

తూర్పున 19 కేంద్రాలు.. తనిఖీల్లేవ్

తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 19 సంతాన సాఫల్యకేంద్రాలు నడుస్తున్నాయి. వీటిలో రెండు అనపర్తిలో ఉంటే, మిగిలినవన్నీ రాజమహేంద్రవరంలోనే ఉన్నాయి. పెళ్లయిన వారికి సహజంగా గర్భం రాకపోతే వైద్యుల సహాయంతో గర్భధారణకు ఐవీఎఫ్ ప్రక్రియను ఉపయోగిస్తారు. సంతాన సాఫల్య కేంద్రాలు, ఏఆర్‌టీ బ్యాంకుల పనితీరు, ఇతర అంశాలను జిల్లావైద్య, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీల ద్వారా పరిశీలించాలి. కేంద్రాల్లో శిక్షణ పొందిన గైనకాలజిస్టులు, ఐవీఎఫ్ ట్రైనింగ్ అయిన వాళ్లు ఉన్నారా, ఎంబ్రయాలజిస్ట్, ఇతర వైద్య నిపుణులు ఎంతమంది ఉన్నారు అనే విషయాలను తనిఖీ చేయాల్సి ఉంటుంది. కానీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఇప్పటి వరకూ ఒక్క ఆకస్మిక తనిఖీ చేసిన ఊసేలేదు.నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఏ కేంద్రంపైనా ఇప్పటి వరకూ ఒక్క కేసు నమోదు కాకపోవడమే అందుకు ఉదాహరణ. తనిఖీల్లేక ఆయా కేంద్రాలు ఇష్టానురీతినఉంటున్నా యి.ఒక్కోసారి విషయం తెలిసినా వైద్యాధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పెళ్లి ఆలస్యమైతే సంతానలేమి..

సొసైటీలో ఇటీవల సంతానలేమి సమస్య బాగా పెరిగింది. పెళ్లయిన జంటలకు నార్మల్‌గా పిల్లలు పుట్టే పరిస్థితి తగ్గుతోంది. ఇది ఆందోళన కల్గించే విషయం. సంతానం కోసం ఐవీఎఫ్, సరోగసీ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. అక్కడ లక్షలు ఖర్చుపెట్టినా పిల్లలు పుడతారనే గ్యారంటీ ఉండడంలేదు. పెళ్లి ఆలస్యంగా చేసుకోవడం కూడా సంతానలేమికి ఒక కారణం. వివాహిత 25 ఏళ్లలోపు పిల్లలను కనడం సరైన సమయం. యువత లైఫ్ స్టైల్ మార్చుకోవాలి.

- బి.అక్కమాంబ, గైనిక్ విభాగం హెచ్‌వోడీ, రాజమహేంద్రవరం జీజీహెచ్


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

జగన్ అండ్‌కోకు ఉరిశిక్ష వేయాలి

రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

రాజమహేంద్రవరం రూరల్, జూలై 27(ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్లలో జే బ్రాండ్ నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో కి ఉరి శిక్షవేయాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మద్యం స్కాం చేస్తే జైలుకు పంపడం తప్పా.. జగన్‌పైనా మరో 12 కేసులు ఉన్నాయన్నారు. జగన్ తప్పు చేశాడు కాబట్టే భయపడుతున్నాడన్నారు. మద్యం కేసులో ఏమి జరిగిందో త్వరలో బయటకు వస్తుందన్నారు. మిధున్‌రెడ్డి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇన్‌చార్జిగా ఏం చేశారో అన్ని బయటకు వస్తాయన్నారు. జగన్ అసెంబ్లీకి రాడు కాని జీతం తీసుకుంటాడని విమర్శించారు. వైసీపీ నాయకులు ఆట ఆరంభించారు..దానిని మేము ముగిస్తున్నామన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో అడ్డగోలుగా బిల్లులు వేసి సీఎం రిలీఫ్ ఫండ్ తెచ్చుకునేవిధానం చేస్తున్నారని ఇది చాలా అన్యాయమన్నారు. అలాంటి ఆసుపత్రులు తీరు మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో గోరంట్ల మనువడు దండమూడి ఇషాన్, ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసుదేవరావు, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు,మత్స్యేటి ప్రసాద్ పాల్గొన్నారు.


చాగల్లులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావులకు సన్మానం

డ్వాక్రా పొదుపు సొమ్ము రూ.22 వేల కోట్లు

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

చాగల్లు, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా మహిళల పొదుపు సొమ్ములు బ్యాంకుల్లో రూ.22 వేల కోట్లు ఉన్నాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.చాగల్లులో ఆదివారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆ నిధులు డ్వాక్రా మహిళల అభివృద్ధికి సహాయ పడే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రజల కోసం బటన్ నొక్కానని, వారిని ఉద్ధరించానని చెబుతున్న వైఎస్.జగన్ అందులో నొక్కిందే ఎక్కువని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనలో అప్పు పుట్టని పరిస్థితికి..దేశంలోనే అట్టడుగుస్థాయికి రాష్ట్రం చేరిందన్నారు.ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించిపోవడం వల్ల అప్పులు పుట్టని పరిస్థితి ఉందన్నారు.సీఎం చంద్రబాబుపై నమ్మకంతోనే బ్యాంకులు అప్పు ఇస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ ఒక్క సంక్షేమ పథకం ఆపలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 160 అన్నా కేంటిన్‌లు ప్రారంభించామని మరొక 40 ప్రారంభిస్తామని చెప్పారు.సిట్ దర్యాప్తు చేస్తున్న మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు అవినీతి జరిగిందని ప్రాథమికంగా దర్యాప్తులో తేలిందన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పను లకు నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబుకు విన్నవించినట్టు చెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి సీఎం చంద్రబాబు మాట జీవోతో సమానమని నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు మాట్లాడుతూ చాగల్లులో డంపింగ్‌యార్డు సమస్య పరిష్కరించాలని కోరారు.అనంతరం గ్రామంలో పర్యటించి కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్ చౌదరి,ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, నాయకులు కరుటూరి సతీష్, కేతా సాహెబ్,దొంగ రామకృష్ణ, బొల్లిన శివనాగేంద్ర,సూరపనేని చిన్ని, తాళ్ళూరి శ్రీనివాసరావు, మద్దిపాటి వీరరాఘవులు పాల్గొన్నారు.

పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు



తాళ్లపూడి, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథ కం పంప్‌హౌస్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి హఠాత్తుగా మంటలు వచ్చాయి. ఆదివా రం రాత్రి 9.30 గంటల సమయంలో సంఘటన జరిగింది. స్థానికులు గమనించి వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీస్, అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన పథకం వద్దకు చేరుకుని మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉంది. ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు శ్రీరామ చంద్ర మూర్తి సంఘటన ప్రదేశం వద్దకు చేరుకుని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 750 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ పాడైతే రెండేళ్ల కిందట మరమ్మతులు చేయించామని తెలిపారు.కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎంపీ, ఎమ్మెల్యేలకు సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు.

విద్యార్థులకు హరి హర వీరమల్లు ఫ్రీ షో

రాజానగరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : రాజానగరం నియోజకవర్గంలో ఆదివారం విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ఉచిత ప్రదర్శనకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అవకాశం కల్పించారు.ఈ మేరకు విద్యార్థులు ఆనందంగా నియోజకవర్గం నుంచి తండోప తండాలుగా తరలివచ్చారు. నియోజకవర్గంలోని రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండల కేంద్రాల్లోని థియేటర్లలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రదర్శించిన షోను సుమారు 1100 మంది విద్యార్థులు వీక్షించినట్టు జనసేన పార్టీ రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండల కన్వీనర్లు వేగిశెట్టి రాజు, కారిచర్ల విజయ్ శంకర్, అడ్డాల శ్రీను తెలిపారు. హరిహర వీరమల్లు సినిమా విజయం సాధించిన సందర్భంగా జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి ఆదివారం థియేటర్ల వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులతో కలిసి సినిమా వీక్షించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మన దేశ వీరుల గురించి విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఉచిత ప్రదర్శన కల్పించామన్నారు.


విద్యార్థులతో కలిసి సినిమా చూస్తున్న బత్తుల వెంకటలక్ష్మి

కోట సత్తెమ్మకు ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో కోటసత్తెమ్మ అమ్మవారు

నిడదవోలు, జూలై 27(ఆంధ్రజ్యోతి): నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో ఉన్న కోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ధూపహారతి, నిత్యార్చనా, లలితా పారాయణం, సహస్రనామ కుం కుమ పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి క్షీరనివేదన మహా నివేదన చేశారు. అనంతరం ప్రత్యేక పూల అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైనరోజు కావడంతో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కళకళలాడింది. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అమ్మవారి దర్శనం కలుగజేశారు. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక దర్శనం ద్వారా రూ.30,560 అన్నదాన విరాళాల ద్వారా రూ.2270, ప్రసాద విక్రయాల ద్వారా రూ.24,800, పూజా టికెట్లు, ఇతర టికెట్ల ద్వారా రూ.43,636 మొత్తం 1,01,226 రూపాయలు ఆదాయం లభించినట్లు దేవస్థానం సహాయ కమిషర్, కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్యప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ తెలిపారు.

● అమ్మవారి నిత్యాన్నాదాన పథకానికి అయితం కనకయ్య, లక్ష్మిగార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అయితం గంగాధర్, భవాని, అయితం శివయ్య, కుమరిలు లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు.

రామనామంతో లక్ష తులసి పూజ

తాళ్లపూడి, జూలై 27(ఆంధ్రజ్యోతి): తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం శ్రీరామ్‌నగర్, పెట్టావారివీధి రామాలయంలో ఆదివారం లక్ష తులసి పూజను నిర్వహించారు. ఆధ్యాత్మిక ప్రవచనకర్త పరస రాధాకృష్ణ గత 15 నెలలుగా చేస్తున్న సంపూర్ణ రామాయణ ప్రవచనాలు పూర్తయిన సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా రామనామంతో ఆదివారం తులసీ పూజను నిర్వహించారు. సుమారు 80మంది రామభక్తులు శ్రీరామనామస్మరణ చేస్తూ 5 గంటల పాటు తులసిపత్రి పూజను చేశారు. అనంతరం దేవతామూర్తులను తులసి పత్రి, పువ్వులతో విశేష అలంకరణ చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


విశేష అలంకరణలో శ్రీసీతారాములు

తాడిమళ్లలో మానవత సర్వసభ్య సమావేశం

నిడదవోలు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): మానవత సమాజానికి అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ఎఫ్ఎఫ్ఎఫ్ పామాయిల్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ వి.విజయప్రసాద్ అన్నారు. ఆదివారం నిడదవోలు మండలం తాడిమళ్ల గ్రామంలో మానవత సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవత అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆగస్టు 3న జరగబోయే జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సభ్యులంతా హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ కృష్ణమోహన్, కొప్పుల నాగేశ్వరరావు, తన్నీడి బోసు, కాజ గంగరాజు, ముళ్ళపూడి సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యఅతిథిని శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.


3ఎఫ్ మేనేజర్ విజయప్రసాద్‌కు సత్కారం

సీఎంఆర్‌ఎఫ్‌తో బాధితులకు ఊరట

● రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరంరూరల్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధితో బాధిత కుటుంబాలకు ఊరట కలిగించే విధంగా సీఎం సహాయనిధి నుంచి ఆదుకుంటామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 147 మంది లబ్ధిదారులకు రూ.కోటి88లక్షల 91వేల 144అందజేశామన్నారు. రూరల్ నియోజకవర్గం పరిధిలో 33మందికి రూ.41.66లక్షల సీఎంఆర్ ఎఫ్ చెక్కులు గోరంట్ల నివాసంలో లబ్ధిదారుల కు కూటమి నాయకుల సమక్షంలో ఆదివారం పంపిణీ చేశారు. యామన శ్రీనివాస్ రూ.2,30 848, మొకమాటి విమల కుమారి రూ.71,250, నప్ప అప్పలకొండ రూ.18,584, కుసుమే శ్యాం రూ.25000, హరికృష్ణ రూ.50, 250, పిప్పమరెడ్డి సత్యవతి రూ.62,393, రొక్కం అనీల్‌కుమార్ రూ.1.13,750, గారపాటి మంగ తాయారు రూ.33,246, కారుమూరి మునీశ్వరి రూ.4,26, 065, కరీమిరెడ్డి నారాయణ రూ.45, 918, దారాపురెడ్డి సుబ్బలక్ష్మి రూ.1,42,290, నల్లూరి రాంబాబు రూ.10 లక్షలు, వరిపల్లి వేణు రూ.4 లక్షలు, అనుపోజు శ్రీనివాసరావు రూ.38,961, కార్లభీమశంకరయ్య రూ.36,327 తదితరుల కుటుంబసభ్యులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ రావు, కడియం ఎంపీపీ ప్రసాద్, వాసిరెడ్డి రాంబాబు, గంగిన హను మంతరావు, యానాపు ఏసు, మత్యేటి ప్రసాద్, నున్న కృష్ణ, కామిని భాస్కరరావు, బీమరశెట్టి రమేష్, దండమూడి బాపినీముడు, మన్యం నరేంద్రనాద్, కొత్తపల్లి సత్యన్నారామణ పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

కొత్తూరు, ఎల్ఎన్‌పురం గురుకుల కళాశాలలో
సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

అనపర్తి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): అనపర్తి శివారు కొత్తూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యలో మిగిలిన ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎమ్ రాజు తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో 5 సీట్లు, సీనియర్ ఇంటర్ ఎమ్‌పీసీలో 6 సీట్లు, సీనియర్ ఇంటర్ బైపీసీలో 39 సీట్లుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆశక్తి కలిగిన అభ్యర్థులు జూలై 28న కళాశాల పనివేళల్లో సంప్రదించాలని ఆయన కోరారు. అదే విధంగా లక్ష్మీనరసాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. 6,7,8,9 తరగతులలో పరిమితంగా ఉన్న సీట్ల భర్తీకి గతంలో ఎంట్రన్స్ పరీక్ష వ్రాసిన వారు, రాయని ఎస్టీ అభ్యర్థులు ఈనెల 28న నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. అదే విదంగా 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

అడుగుకో.. గొయ్యి..!

● అధ్వానంగా పంగిడి, నిడదవోలు వయా చాగల్లు ఆర్‌అండ్‌బీ రోడ్డు
● పట్టించుకోని అధికారులు

చాగల్లు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): పంగిడి, నిడదవోలు వయా చాగల్లు ఆర్‌అండ్‌బీ రోడ్డు ఛిద్రమై ఉంది. దీంతో వాహనదారులు, ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. చాగల్లు సెంటర్‌లో పెద్దగా గోతులు ఏర్పడి రోడ్డు కింద నుంచి వెళ్లిన డ్రైనేజీ శ్లాబు కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. అలాగే మీనానగరం చర్చి సమీపం, జూనియర్ కళాశాల వద్ద, బ్రాహ్మణగూడెం సహా చాలాచోట్ల రోడ్డు పరిస్థితి దారుణంగా తయారయ్యింది. దీంతో చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తోంది. సీసీ రోడ్డు, బీటీ రోడ్డు జాయింట్ ఉన్న ప్రతిచోటా రోడ్డు బాగా దెబ్బతింది. రాత్రిపూట అయితే ద్విచక్ర వాహనదారులు ఆ గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన గోతులను ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టినప్పటికీ.. పరిస్థితి ప్రస్తుతం మళ్లీ మొదటికొచ్చింది. ఆర్‌అండ్‌బీ అధికారులు కనీసం రోడ్డుపైన ఏర్పడిన గోతులకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.


చాగల్లు వద్ద పెద్ద గోతులు ఏర్పడి ఉన్న రోడ్డు


కాపవరం సొసైటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కాపవరం సొసైటీ అధ్యక్షుడిగా సుంకర సత్తిబాబు

కొవ్వూరు, జూలై 27(ఆంధ్రజ్యోతి): పదవులు మరింత బాధ్యతను పెంచుతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కొవ్వూరు మండలం కాపవరం సొసైటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మంత్రి కందుల దురేష్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావులు అధ్యక్షులుగా సుంకర సత్తిబాబు, డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావులను నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, దాయన రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జి దొడ్డికర్ల సువర్ణరాజు, కరాటం సాయి, యు.చిరంజీవి, జి.కృష్ణ, కె.విజయకుమార్, పోలిశెట్టి శివ, నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం నూర్‌బాషా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు

నల్లజర్ల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ముస్లిం నూర్‌బాషా దూదేకుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం రంగంసిద్ధం చేయడంపై రాష్ట్రంలో ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హజ్‌కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్ పేర్కొన్నారు. ఆదివారం ఆవపాడు గ్రామంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర చేస్తున్న తరుణంలో ముస్లిం, నూర్‌బాషా, దూదేకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ముస్లింలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరడంతో ఆ దిశగా కూటమి ప్రభుత్వం వచ్చి అమలుచేయడానికి ప్రణాళికలు రూపొందించడం హర్షణీయమన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదన్నారు.కూటమి ప్రభుత్వానికి తామంతా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మ స్లింల నాయకులు షేక్ సర్దార్, మీరా బషీర్, బాజీ వలీ పాల్గొన్నారు.

సుంకవల్లి వెంకటరత్నంకు ఘన నివాళి

చాగల్లు, జూలై 27 (ఆంధ్రజ్యోతి) తొలి తరం పారిశ్రామికవేత్త , అనేక సేవా కార్యక్రమా లు నిర్వహించిన ఉన్నత వ్యక్తిత్వం కలిగిన మహనీయుడు సుంకవల్లి వెంకట రత్నం అని పలువురు కొనియాడారు. ఆదివారం మార్కొండపాడులో జరిగిన 25వ వర్ధంతి కార్యక్రమంలో పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారుడు సుంకవల్లి ఫౌండేషన్ చైర్మన్ సుంకవల్లి వెంకన్న చౌదరి మాట్లాడుతూ గ్రామంలో ఆసుపత్రి నిర్మాణం, పశువుల ఆసుపత్రి నిర్మాణం, సొసైటీ ఏర్పాటు చేశారన్నారు. పేపర్‌మిల్ ప్రారంభించి అనేకమందికి ఉపాధి కల్పించారని కొనియాడారు.మల్లవరం, నిడదవోలు వృద్ధాశ్రమాలు, మార్కొండపాడులో పేదలకు భోజన వితరణ, దుస్తులు పంపి ణీ చేశారు. సుంకవల్లి వెంకటరత్నం వర్ధంతిని పురస్కరించుకుని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు, మాజీ డీజీపీ దుర్గాప్రసాద్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పి.ప్రభాకర రావు సంతాప సందేశాలు పంపించారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి త్రి మూర్తులు, ఉప్పులూరి బాబురావు, గ్రంది విజయకుమార్, సుబ్బారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో ఉచిత దంత వైద్య శిబిరం


దంతవైద్యపరీక్షలు నిర్వహిస్తున్న కేశిరాజు వెంకట్రాజు

దేవరపల్లి, జూలై27 (ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో ఉచిత దంత వైద్యశిబిరం డాక్టర్ కాశీ హాస్పటల్‌లో ఆదివారం వెంకట్రాజు దంత వైద్యశాల 18వ వార్షికో త్సవం సందర్భంగా ఉచిత దంత వైద్యం నిర్వహించినట్లు డాక్టర్ కేశిరాజు వెంకట్రాజు, డాక్టర్ కేశిరాజు లక్ష్మిలు తెలిపారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణుడు డాక్టర్ కేశిరాజు వెంకట్రాజు మాట్లాడుతూ దేవరపల్లిలో వెంకట్రాజు దంతవైద్యశాల ప్రారంభించి 18 సంవత్సరాలు పూర్తయ్యిందని, గ్రామీణ ప్రాంతంలో పేదలకు ఉచిత సేవలు అందించాలని ప్రతీ ఏడాది వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. 200మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసిన ట్లు వెంకట్రాజు తెలిపారు.

కోడిపందాల శిబిరంపై పోలీసుల దాడి

తాళ్లపూడి, జూలై 27(ఆంధ్రజ్యోతి): తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో కోడిపందాలు ఆడుతున్న వారిపై పోలీసులు దాడిచేసి కోడిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. ఆదివారం వేగేశ్వరపురంలో కోడిపందాల శిబిరంపై పోలీసులు దాడిచేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారివద్ద నుంచి ఒక కోడి, ఒక కత్తి, రూ.1050లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేళ్లచింతలగూడెంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

గోపాలపురం, జూలై 27(ఆంధ్రజ్యోతి): ఈదురుగాలుల కారణంగా మండలంలోని వేళ్లచింతలగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు సుమారు 25 ఇళ్లు పైకప్పు లేచిపోయి ప్రజలు నిరాశ్రయులైన విషయం తెలిసిందే. శనివారం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఆర్డీవో రాణి సుస్మితలు సంయుక్తంగా గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. తుఫాన్ కారణంగా పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లను ప్రాథమిక నష్టపరిహారం అంచనా వేయాలని గృహనిర్మాణశాఖను ఆదేశించారు. శనివారం నుంచి ఆదివారం వరకు విద్యుత్ శాఖాధికారులు విరిగి పోయిన విద్యుత్‌స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు వేసి విద్యుత్‌ను పునరుద్ధ రించే పనిలో ఉండగా గ్రామ పంచాయతీ సిబ్బంది విరిగి పోయిన చెట్లను తొలగించి పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎమ్మెల్యే మద్దిపాటి గ్రామంలో పర్య టించి బాధిత కుటుంబాలను కలవనున్నార న్న ప్రచారంతో పనులు జరుగుతున్నాయి.

షామియానా సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం


షామియానా యూనియన్ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : షామియానా లైటింగ్ డెకరేషన్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక సినిమాటోగ్రఫి శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలులో పట్టణంలోని రోటరీ ఆడిటోరియమ్‌లో నిడదవోలు చాగల్లు మండలాల షామియానా, లైటింగ్, ఫ్లవర్ డెకరేషన్ అండ్ సౌండ్ సిస్టమ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణా స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న టూరిజం శాఖలో లైటింగ్, డెకరేషన్ ఈవెంట్ కార్యక్రమం కూడా మిళితమైవుందని కాలానికనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానం దిశగా ఈవెంట్స్‌కు తగిన ప్రణాళికలు వేసుకుని వారు తమ రంగంలో నిలబడాలన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు పడమటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పట్టపగలు ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా కొల్లి శ్రీను, కోశాధికారిగా నిలిపిన సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా చేబోలు ప్రసాద్, సహాయ కోశాధికారిగా సీహెచ్ రాజు, గౌరవాధ్యక్షుడిగా గునుపూడి రాఘవేంద్రరావు, గౌరవ సలహాదారుడిగా సిమ్మ కోట తదతరులు ప్రమాణ స్వీకారం చేశారు.చైర్మన్ భూపతి ఆదినారాయణ, బూరుగుపల్లి శ్రీని వాస్, రంగా రమేష్, కొమ్మిన వెంకటేశ్వరరావు, తిరుపతి సత్యనారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

భర్త చేతిలో భార్య దారుణ హత్య

కొంతమూరులో ఘటన


ఉషారాణి (ఫైల్)

రాజానగరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని కొంతమూరులో భర్త చేతిలో భార్య దారుణ హత్యకు గురైంది. స్థానిక సంతోష్‌నగర్‌కు చెందిన వేమగిరి ఉషారాణి(28)కి పదేళ్ల కిందట నర్సీపట్నం మండలం గిడుగుటూరు గ్రామానికి చెందిన వేమగిరి మాణిక్యంతో వివాహం జరిగింది. అనంతరం ఇద్దరు కొంతమూరులోని సంతోష్‌నగర్‌లో నివాసం వచ్చారు. మాణిక్యం వెల్డింగ్ పనిచేసుకుని కుటుంబాన్ని పోషించేవాడు. భర్త తరచూ భార్యను అనుమానిస్తూ వేధింపులకు గురిచేసేవాడు. ఈ విషయమై గతంలో మాణిక్యంపై ఉషారాణి రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేసింది. అప్పటి నుంచి మాణిక్యం కుటుంబం వదిలి వేరుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి 9 గంటల సమయంలో మృతురాలి తల్లి నలమాటి లక్ష్మి మనవడితో కుమార్తె ఇంటికి భోజనం పంపింది. సుమారు రాత్రి 11.30 గంటల సమయంలో మనవడు నిహంత్, మనవరాలు నిస్సి ఇద్దరూ కంగారుగా ఇంటి కొచ్చి అమ్మనాన్నలిద్దరూ గొడవపడ్డారని అమ్మమ్మకు చెప్పారు. అమ్మను నాన్న రాయితో అమ్మ తలపై నాప రాయితో కొట్టినట్టు వివరించారు. దీంతో ఇంటికి వెళ్లి చూడగా అల్లుడు మాణిక్యం అక్కడి నుంచి పరారయ్యాడు. ఉషారాణి ముఖం, తలపై తీవ్రమైన రక్తపు గాయాలై అపస్మారక స్థితికి చేరుకుంది. వెంటనే ఇరుగుపొరుగువారి సాయంతో ఉషారాణిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు గోకవరంలో పీజీఆర్‌ఎస్‌కు కలెక్టర్

గోకవరం, జూలై27(ఆంధ్రజ్యోతి):గోకవరం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి కలెక్టర్ పి.ప్రశాంతి హాజరుకానున్నారు.ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కలెక్టర్ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తారని ఎంపీడీవో గోవిందు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో కార్యాలయానికి మరమ్మతులు కారణంగా తహశీల్దారు కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ టీచర్ మృతి


మృతిచెందిన రాచర్ల మేరిబాయి

కొవ్వూరు/రాజానగరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ టీచర్ మృతి చెందింది. జాతీయ రహదారిపై గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఆదివారం జరిగిన ఈప్రమాదానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కొవ్వూరు పట్టణంలోని 16వ వార్డు ఔరంగాబాద్‌కు చెందిన రాచర్ల మేరి బాయి (51) అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తుంది.ఆదివారం రాజానగరం సమీపంలోని పరిజర్లపేటలో ఉన్న సోదరుడి ఇంటికి వెళ్లింది. మరో సోదరుడు పోలవరం జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్‌గా పనిచేస్తున్న తాతపూడి విజయకుమార్‌తో కలిసి మోటారు సైకిల్‌పై కొవ్వూరు బయలుదేరారు.తిరిగి స్వగ్రామానికి వెళుతున్న తరుణంలో మార్గమ ధ్యంలో హైవేపై గైట్ ఇంజ నీరింగ్ కళాశాల సమీపంలోకి వచ్చే సరికి వీరు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను లారీ వెనుక నుంచి బలంగా ఢీకొన్నది.ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై కూర్చున్న మేరీ బాయి పైనుంచి లారీ వెళ్లిపోవడంతో అక్కడి కక్కడే మరణించింది. సోదరుడు విజయకుమా ర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మృతురాలి శరీరం నుజ్జునుజ్జుగా మారింది. గాయపడిన విజయకుమార్ రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మేరిబాయికి భర్త డేవిడ్ రాజు,కుమార్తె, కుమారుడు ఉన్నారు. రాజానగరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజ మహేంద్రరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజా నగరం పోలీ సులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు. మేరిబాయి మరణవార్తతో ఔరంగాబాద్‌లో విషాదఛాయలు అలముకున్నాయి.

ఇస్కాన్‌లో ఉచిత వైద్యశిబిరం

రాజమహేంద్రవరంకల్చరల్, జూలై27(ఆంధ్రజ్యోతి): స్థానిక గౌతమ్ ఘాట్, ఇస్కాన్ మందిరంలో మద్దుకూరి నవీన్ కుమా ర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ నుంచి డాక్టర్లు హారిక, ప్రియంవద, శ్రీ శక్తి హాస్పిటల్ నుంచి జి.శక్తి నరసింహ, ట్రై ఓ డెంట్ నుంచి జయ భారతి, యూనివర్సల్ హాస్పిటల్ నుంచి ఆరుమిల్లి రాజేంద్రబాబు, హర్షిణి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి సత్యేంద్ర కుమార్, రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో, బీఎండి,కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 300 మందికి ఉచిత మందులు పంపిణీ చేశారు.